## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 95 శుక్రవారం, జూలై 5, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




## విత్తన సహకార సంస్థ ఏర్పాటు చేస్తాం

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

### 5 సహకార సంఘాలకు అవార్డులు

హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా విత్తన ఉత్పత్తి, సేంద్రియ ఉత్పత్తుల సహకార సంస్థ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ సంస్థ ద్వారా సేంద్రియ వ్యవసాయం, విత్తన ఉత్పత్తుల్లో నిమగ్నమైన రైతులకు నేరుగా ప్రయోజనం కలుగుతుందని వివరించారు. రాష్ట్రంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సహకార సంఘాలకు గురువారం జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ద్వారా అవార్డులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి.. రైతులనుద్దేశించి ప్రసంగించారు. దేశంలో సహకార ఉద్యమం దాదాపు 125 సంవత్సరాల నుంచి ఉందని, కానీ సకాలంలో మార్పులు చేయకపోవడం వల్ల అది కాలం చెల్లినట్లు కనిపిస్తోందని అన్నారు. సహకార రంగం ఈ కాలపు అవసరాలకు అనుగుణంగా బలోపేతం కావాలని అభిప్రాయపడ్డారు. సహకార రంగం పటిష్టతకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను బలోపేతం చేయడం చాలా ముఖ్యమని, ఇందు కోసం ప్రభుత్వం ద్వారా అనేక చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. కాగా, ఈ కార్య క్రమంలో ఐదు సహకార సంఘాలకు అవార్డు లతో పాటు రూ.25 వేల నగదు బహుమతిని అందజేశారు. టీజీకాబ్ చైర్మన్ ఎం.రవీందర్‌రావు, ఎండీ గోపి, ఎన్సీడీసీ రీజనల్ డైరెక్టర్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ డైరెక్టరేట్ పరిధిలో

(మిగతా 2వ పేజీలో)

# సింగరేణికే కేటాయించాలి

### బొగ్గు బ్లాకులపై ప్రధానికి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విజ్ఞప్తి

### హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను పునరుద్ధరించాలి

### తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయండి

### రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలు కేటాయించండి

### విభజన చట్టంలోని హామీలను అంశాలను నెరవేర్చాలని వినతి



న్యూఢిల్లీ: సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ (ఎస్‌సీసీఎల్)లో తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం, కేంద్రానికి 49 శాతం వాటాలు ఉన్నాయని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. గనులు, ఖనిజాభివృద్ధి నియంత్రణ చట్టంలోని (ఎంఎండీఆర్) సెక్షన్ 11ఏ/ 17 (ఏ) (2) ప్రకారం వేలం జాబితా నుంచి శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను తొలగించాలని, అదే సెక్షన్ ప్రకారం గోదావరి లోయ బొగ్గు నిల్వల క్షేత్రం పరిధిలోని కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్-3 గనులనూ సింగరేణికే కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాల అవసరాలు తీర్చేందుకు ఈ గనుల కేటా యింపు కీలకమైనందున సింగరేణికే వాటిని కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. గురువారం ఢిల్లీలో ప్రధాని మోదీని ఆయన నివాసంలో కలిసిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సుమారు గంటసేపు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన బొగ్గు గనుల కేటాయింపు, ఐటీఐఆర్ పునరుద్ధరణ, రక్షణ భూముల కేటాయింపు, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై చర్చించారు.

**ప్రధానికి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి వినతులు ఇవీ..**

? హైదరాబాద్-కరీంనగర్ రహదారి, హైదరాబాద్-నాగ్‌పూర్ రహదారి (ఎన్‌హెచ్-44)పై ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి మధ్యలో అడ్డుగా ఉన్న రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలి. ఆ కారిడార్లతోపాటు హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ, రవాణా, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు రక్షణ శాఖ పరిధిలో 2,450 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించాలి. ఆ భూములకు ప్రత్యామ్నాయంగా రావిరాలలో రీసెర్చ్ సెంటర్ ఇమారత్ (ఆర్ఐసీ)కు లీజుకిచ్చిన 2,462

(మిగతా 2వ పేజీలో)



## మన పాలన లేక దేశ రైతాంగానికి నష్టం: కేసీఆర్

### రాష్ట్ర ఫలితాలపై మహారాష్ట్రలోనూ ఆవేదన : కేసీఆర్

హైదరాబాద్: తెలంగాణలో కేసీఆర్ పాలన లేకపోవడంతో మహారాష్ట్రతోపాటు దేశం కూడా నష్టపోయిందనే భావన కొందరు మహారాష్ట్ర నేతలు తనవద్ద వ్యక్తం చేశారని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వెల్లడించారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమితో కేసీఆర్ దార్శనిక నాయకత్వాన్ని దేశం కోల్పోయిందని వారు బాధపడ్డారన్నారు. ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో గురువారం తనను కలిసేందుకు వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి కేసీఆర్ మాట్లాడారు. 'విద్యుత్, సాగునీరు, తాగునీరు, వ్యవసాయం తదితర రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యాచరణతో దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ వ్యవసాయ ప్రగతిని చూసి మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల ప్రజలు తమకూ కేసీఆర్ పాలన కావాలని కోరుకున్నారు. ఆబ్‌కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో రైతురాజ్యం తెచ్చుకోవాలని బీఆర్ఎస్‌తో కలిసి అడుగులు వేశారు. దేశ రైతాంగం పురోగతికి బయలుదేరిన బీఆర్ఎస్‌పై తెలంగాణ ప్రజలు తీసుకున్న నిర్ణయం ఇతర రాష్ట్రాల రైతులను నిరుత్సాహ పరిచింది'అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

**ప్రజలదే అంతిమ నిర్ణయం**

'ప్రజాస్వామ్యంలో ప్రజలదే అంతిమ నిర్ణయం. అధికారం, ప్రతిపక్ష పాత్ర మనకు శాశ్వతం కాదు..ప్రజాతీర్పే శిరోధార్యం. వారు ఏ పాత్ర అప్పగిస్తే దానిని చిత్తశుద్ధితో నిర్వర్తించాలి. అధికారం కోల్పోయామని బాధపడడం సరైన

(మిగతా 2వ పేజీలో)



2లో

## సమాజ క్షేమాన్ని కోరుతూ పవన్ కల్యాణ్ సూర్యారాధన

మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో సూర్యారాధన కార్యక్రమం

వేద మంత్రాల మధ్య పవన్ పూజాదికాలు

ప్రస్తుతం వారాహి దీక్షలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం

## ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ



2లో



## మేనమామగా ఉంటానంటూ జగన్ చిన్నారుల నోళ్లుకొట్టారు ::: మంత్రి నారా లోకేశ్ ఫైర్

గుడ్లు, చిక్కీల కాంట్రాక్టర్లకు గత వైసీపీ సర్కారు రూ.178.5 కోట్ల బకాయిలు

బకాయిలు చెల్లించకపోవడంతో పలు పాఠశాలల్లో గుడ్ల సరఫరా నిలిపివేత.

వెంటనే సంబంధిత అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష

2లో



## సమాజ క్షేమాన్ని కోరుతూ పవన్ కల్యాణ్ సూర్యారాధన

### మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో సూర్యారాధన కార్యక్రమం
### వేద మంత్రాల మధ్య పవన్ పూజాదికాలు
### ప్రస్తుతం వారాహి దీక్షలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గత కొన్నిరోజులుగా వారాహి అమ్మవారి దీక్షలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన సమాజ హితాన్ని కాంక్షిస్తూ సూర్యారాధన ఆచరిస్తున్నారు. విజ్ఞానాభివృద్ధికి, సుఖసంతోషాలకు, క్షేమానికి ప్రత్యక్ష భగవానుడు సూర్యుడు. అందుకే భారతీయ సంస్కృతిలో సూర్యారాధన ఒక భాగమైంది. ఈ నేపథ్యంలో, పవన్ కల్యాణ్ మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో సూర్యారాధన చేపట్టారు. వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదిత్య యంత్రం ఎదుట ఆసీనుడైన పవన్ కల్యాణ్ సూర్య నమస్కార ప్రకరణం నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫొటోలను జనసేన పార్టీ సోషల్ మీడియాలో పంచుకుంది.



## ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ

దేశ రాజధాని ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన కొనసాగుతోంది. ఈ మధ్యాహ్నం ఆయన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో సమావేశమయ్యారు. అంతకుముందు, ప్రధాని నరేంద్ర మోదీతోనూ, కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతోనూ చంద్రబాబు భేటీ అయ్యారు. ప్రధాని మోదీతో సుమారు అరగంట పాటు చర్చలు జరిపారు. ఏపీకి ఆర్థికసాయం, ఇతర అంశాలపై ప్రధానికి వివరించారు. మరో కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ను కూడా చంద్రబాబు కలిశారు. కాగా, ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబును టీడీపీ ఎంపీలు కలిశారు. ఈ సందర్భంగా విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడును చంద్రబాబు అభినందించారు. ఇటీవల పార్లమెంటులో ప్రమాణస్వీకారానికి అప్పలనా యుడు సైకిల్ పై వెళ్లడం తెలిసిందే. అప్పలనాయుడు పార్లమెంటుకు సైకిల్ పై వచ్చిన విషయాన్ని చంద్రబాబుకు ఇతర ఎంపీలు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. నితిన్ గడ్కరీతో సమావేశం ముగించుకుని బయటికి వచ్చిన చంద్రబాబుకు వారు ఈ విషయం చెప్పడంతో... ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడును పిలిపించిన చంద్రబాబు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. సమయానికి తగినట్టుగా వ్యవహరించారంటూ చంద్రబాబు కొనియాడారు.



## వికసిత ఏపీ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామన్న అమిత్ షా... కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు

ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. చంద్రబాబుతో సమావేశంపై అమిత్ షా సోషల్ మీడియాలో స్పందించగా... చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. "ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర టీడీపీ నేతలతో సమావేశం అయ్యాను. దేశంతో పాటు రాష్ట్ర ప్రగతిని వేగవంతం చేయడానికి సంబంధించిన అనేక విషయాలపై మేం చర్చించాం. వికసిత భారత్, వికసిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంది" అంటూ అమిత్ షా ట్వీట్ చేశారు. దీనిపై చంద్రబాబు స్పందించారు. "ధన్యవాదాలు అమిత్ షా గారూ. వికసిత భారత్, వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేసేందుకు మేం సర్వసన్నద్ధంగా ఉన్నాం. ప్రజల ఆకాంక్షలను తీర్చేందుకు సదా మీ సహకారం అవసరం" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. అమిత్ షాతో చంద్రబాబు భేటీలో కేంద్ర సహాయమంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, భరత్ తదితరులు కూడా పాల్గొన్నారు.



## సింగరేణికే కేటాయించాలి

ఎకరాలను కేంద్రానికి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం ఉంది. 2010లో నాటి యూపీఏ ప్రభుత్వం హైదరాబాద్, బెంగళూరుకు కేటాయించిన ఐటీఐఆర్ ప్రాంతాల విషయంలో 2014 తర్వాత ముందడుగు పడలేదు. అందుకే హైదరాబాద్‌కు ఐటీఐఆర్ ను పునరుద్ధరించాలి. భారత్‌మాల పరియోజన మొదటి దశలో హైదరాబాద్ ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగం (సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు) జాతీయ రహదారి నిర్మాణ టెండర్ల ప్రక్రియను వీలైనంత త్వరగా చేపట్టాలి. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని (చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు) వెంటనే జాతీయ రహదారిగా గుర్తించి దాన్ని కూడా భారత్ మాల పరియోజనలో చేర్చి నిర్మించాలి. రాష్ట్రంలో పెరిగిన రవాణా అవసరాల దృష్ట్యా 13 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలి. (జగిత్యాల-పెద్దపల్లి-కాటారం, దిండి-దేవరకొండ-మల్లెపల్లి-నల్లగొండ, భువనగిరి-చిట్యాల, చౌటుప్పల్ ఆమన్‌గల్-షాద్ నగర్-సంగారెడ్డి, మరికల్-నారాయణపేట రామసముద్ర, వనపర్తి-కొత్తకోట-గద్వాల మంత్రాలయం, మన్నెగూడ-వికారాబాద్-తాండూరు-జహీరాబాద్-బీదర్, కరీంనగర్-సిరిసిల్ల-కామారెడ్డి-ఎల్లారెడ్డి-పిట్లం, ఎర్రవల్లి ఎక్స్ రోడ్డు-గద్వాల-రాయచూరు, కొత్తపల్లి-హుస్నాబాద్-జనగాం-హైదరాబాద్, సారపాక-ఏటూరునాగారం, దుద్దెడ-కొమురవెల్లి-యాదగిరిగుట్ట రాయగిరి క్రాస్ రోడ్డు, జగ్గయ్యపేట-వైరా-కొత్తగూడెం) రాష్ట్రానికి ఒక ఐఐఎం మంజూరు నిర్ణయం కింద తెలంగాణకు ఇంకా ఐఐఎం మంజూరు చేయలేదు. ఇప్పటికైనా హైదరాబాద్‌కు ఐఐఎం మంజూరు చేయాలి. తెలంగాణలోని కొత్త జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి. ఏపీ పునర్విభజన చట్టంలో హామీ ఇచ్చినట్లుగా కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలి. హైదరాబాద్‌లో సెమీకండక్టర్ ఫ్యాబ్స్‌ను నెలకొల్పేందుకు పలు కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నందున ఇండియా సెమీకండక్టర్ మిషన్‌లో తెలంగాణను చేర్చాలి. 2024-%25 నుంచి ప్రారంభమవుతున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయాలి. తెలంగాణకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి (బీఆర్‌జీఎఫ్) కింద 2019-20 నుంచి 2023-24 వరకు తెలంగాణకు రావల్సిన రూ. 1,800 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న ప్రకారం బయ్యారంలో వెంటనే ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పే ప్రక్రియను వేగవంతం చేయాలి.



## మన పాలన లేక దేశ రైతాంగానికి నష్టం: కేసీఆర్

రాజకీయ నాయకుని లక్షణం కాదు. ప్రజాసంక్షేమానికి కొనసాగే నిరంతర ప్రక్రియే రాజకీయం. దానికి గెలుపోటములతో సంబంధం ఉండదు. ప్రజల్లో కలిసి ఉంటూ వారి సమస్యల మీద నిరంతర పోరాటం ద్వారా అభిమానాన్ని సాధించాలి. గత ప్రభుత్వ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించక పోవడంతో తెలంగాణ సమాజం తీవ్రంగా నష్టపోతోంది. రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది. తెలంగాణ సంపూర్ణ అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యం.నిరంతరం ప్రజాక్షేత్రంలో పనిచేయాలంటూ'పార్టీ కేడర్‌కు కేసీఆర్ పిలుపు ఇచ్చారు.

**సమాచారం లేకుండా రావొద్దు**

ముందస్తు సమాచారం లేకుండా తనను కలిసేందుకు వచ్చి ఇబ్బంది పడొద్దని పార్టీ నేతలకు కేసీఆర్ సూచించారు. నియోజకవర్గాల వారీగా పార్టీ నుంచి అందే సమాచారం తర్వాతే స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేసుకొని రావాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు కేసీఆర్ తిరిగి సీఎం కావాలని నినాదాలు చేశారు. గురువారం కేసీఆర్‌ను కలిసిన వారిలో ఖమ్మం, మహబూబాబాద్, వేములవాడ నర్సాపూర్ ఇబ్రహీంపట్నం తదితర నియోజకవర్గాలకు చెందిన నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## మేనమామగా ఉంటానంటూ జగన్ చిన్నారుల నోళ్లుకొట్టారు : : మంత్రి నారా లోకేశ్ ఫైర్

జగన్ చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతన ఉండదని మరోమారు తేటతెల్లమైందని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. చిన్నారులకు మేనమామలా ఉండి వారి యోగక్షేమాలు చూసుకుంటానని చెప్పిన నాటి సీఎం జగన్మోహన్ రెడ్డి వాస్తవానికి విద్యార్థులు, చిన్నారులకు తీరని ద్రోహం చేశారని, వారి నోళ్లు కొట్టారని మండిపడ్డారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై సంబంధిత అధికారులతో మంత్రి నారా లోకేశ్ నేడు సెక్రటేరియట్ లో సమీక్ష నిర్వహించారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఇవ్వాల్సిన గుడ్డును ఇవ్వడం లేదన్న విషయం మంత్రి నారా లోకేశ్ దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించిన లోకేశ్ సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గుడ్ల కాంట్రాక్టర్లకు డిసెంబర్ నుంచి 112.5 కోట్ల రూపాయలు, చిక్కీల కాంట్రాక్టర్లకు గతఏడాది ఆగస్టు నుంచి రూ.66 కోట్ల మేర జగన్ ప్రభుత్వం బకాయిలు పెట్టి వెళ్లిపోయిందన్న విషయాన్ని అధికారుల ద్వారా లోకేశ్ తెలుసుకున్నారు. భారీగా బిల్లులు బకాయి పడటంతో గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని పలు పాఠశాలలకు గుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ గుడ్ల సరఫరా నిలిపివేసిన విషయాన్ని గుర్తించారు. వాస్తవం ఇలా ఉంటే టీడీపీ ప్రభుత్వం వచ్చాక విద్యార్థులకు గుడ్ల పంపిణీ నిలిపివేశారంటూ వైసీపీ అనుకూల మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడ్లు, చిక్కీలకు గత ప్రభుత్వం భారీగా బకాయిలు పెట్టి వెళ్లడంపై ఆయన విస్మయం వ్యక్తంచేశారు. చిన్నారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గుడ్లు, చిక్కీలను పంపిణీ చేయాలని, గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిన బకాయిలను అతి త్వరలో చెల్లిస్తామని భరోసా ఇచ్చారు. గుడ్లు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లంతా మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ సమీక్షలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, మధ్యాహ్న భోజన పథకం డైరక్టర్ బి.శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు. ఇదిలావుండగా...ఇటీవల



విద్యాశాఖపై మంత్రి లోకేష్ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో గత ప్రభుత్వం విద్యాదీవెన, వసతిదీవెన పథకాల కింద రూ.3,480 కోట్లు బకాయిలు పెట్టడంతో వారి సర్టిఫికెట్లు వివిధ విద్యాసంస్థల్లో నిలచిపోయిన విషయం వెల్లడైంది. మేనమామలా చూసుకోవడమంటే విద్యార్థులు, చిన్నారులను అవస్తల పాలుజేయడమా? అని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు.

# న్యాయంతో పరిహాసమా?.. ఎన్ఐఏకు సుప్రీం చీవాట్లు

న్యూఢిల్లీ: ఒక కేసు విచారణలో నాలుగేళ్లుగా జరుగుతున్న జాప్యంపై జాతీయ దర్యాప్తు సంస్థను సుప్రీంకోర్టు బుధవారంనాడు మందలించింది. నేరతీవ్రత ఎలాంటిదైనప్పటికీ సత్వర విచారణ కోరుకునే హక్కు నిందితుడికి ఉంటుందని స్పష్టం చేసింది. నాలుగేళ్లుగా జైలులో ఉంటున్న నిందితుడికి ఎన్ఐఏ బెయిలు నిరాకరించడాన్ని తప్పుపడుతూ.."న్యాయాన్ని పరిహసించొద్దు" అంటూ మందలించింది. నిందితుడు జావెద్ గులాం నబీ షేక్‌కు జస్టిస్ జేపీ పరిడివాలా నేతృత్వంలోని ద్విసభ్య న్యాయమూర్తుల ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. కేసు వివరాలు ప్రకారం, 2020 ఫిబ్రవరి 9న ముంబై పోలీసులు జావెద్‌ను అరెస్టు చేశారు. అతని వద్ద పాకిస్థాన్‌కు చెందిన నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. తాను నాలుగేళ్లుగా జైలులో ఉన్నందున తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ నిందితుడు గత ఫిబ్రవరిలో ముంబై హైకోర్టును ఆశ్రయించారు. అయితే అతని బెయిల్ అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాజాగా ఈ కేసు సుప్రీంకోర్టు ధర్మాసనం ముందుకు విచారణకు రావడంతో ఎన్ఐఏ తరఫున లాయర్‌ను కోర్టు సూటిగా ప్రశ్నించింది. ఏదైనా కేసులో తీవ్రమైన ఆరోపణ ఉన్నప్పటికీ సత్వర విచారణ కోరుకునే హక్కు నిందితుడికి ఉంటుందని, నాలుగేళ్లుగా నిందితుడు జైలులోనే ఉన్నా ఇంకా విచారణ ఎందుకు ప్రారంభించించ లేదని నిలదీసింది. దీనికి ఎన్ఐఏ తరఫు న్యాయవాది వాదన వినిపిస్తూ, ఇంతవరకూ 80 మంది సాక్ష్యులను విచారించామని చెప్పారు. దీంతో కోర్టు తీవ్రంగా స్పందిస్తూ, నిందితుడు ఇంకా ఎన్నోళ్లు జైలులో మగ్గాలో చెప్పండి? అని ప్రశ్నించింది. మరికొంత సమయం ఇవ్వాలని



న్యాయవాది కోర్టుకు విన్నవించడంతో కోర్టు మరోసారి మండిపడింది. న్యాయంతో పరిహాసం తగదని పేర్కొంటూ విచారణను వాయిదా వేయడానికి నిరాకరించింది. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు సహనిందితులకు బెయిల్ ఇచ్చిన విషయాన్ని కోర్టు గుర్తుచేస్తూ నిందితుడు జావెద్‌కు సైతం బెయిల్ మంజూరు చేసింది



## ఎంపీటీసీల జెడ్పిటిసి ల ఆత్మీయ వీడ్కోలు సమావేశం

### ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

ఎల్కతుర్తి జులై 4 జన సముద్రం న్యూస్ హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం..ముఖ్య అతిథిగా హాజరైన రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్ఎంపిపి మేకల స్వప్న , వైస్ ఎంపిపి తంగేడ నగేష్ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు అన్ని గ్రామాల ఎంపీటీసీలును మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా సత్కరించారు..మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్కతుర్తి మండల పరిషత్ సభ్యుల 5 సంవత్సరాల కాల పరిమితి పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.పదవి కాలం పూర్తి చేసుకున్న ఎల్కతుర్తి మండల ప్రజా పరిషత్ సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతున్న..వారు మరిన్ని పదవులతో ముందుకు రావాలి.రాజకీయాలకు రిటైర్మెంట్ ఉండదు..నిత్యం ప్రజాసేవ లోనే ఉండాలిమహిళలను ఉద్దండ రాజకీయ నాయకులుగా ఎదిగారు..మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు చట్ట సభల్లో సోనియా గాంధీ ఇచ్చారు.మీ సేవలు ప్రజలు మర్చిపో ,మీ శ్రమ ను కొనసాగించాలి..నేను ఎమ్మెల్యే గా ఆరు నెలలు పూర్తి చేసుకున్న..రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురండి రాజకీయాలు కలుషిత వాతావరణం గా మారిపోయాయి..నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు ఒక యుద్ధం లాగ చర్చలు జరిగేవి బయటకు వచ్చి చాయ్ తాగేది అది ప్రజాస్వామ్యం..ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి రావాలి .నా టర్మ్ అయిపోయిందని బాధపడకూడదు..ఉత్సాహంగా ప్రజా సమస్యల్లో పాల్గొనాలి..ఎల్కతుర్తి మండల అభివృద్ధికి అంత కలిసి కృషి చేయాలి..త్వరలో సర్పంచ్,ఎంపిటిసి ,జడ్పీటిసి ఎన్నికలు పోతాం.. మీరు మళ్ళీ ప్రాతినిధ్యం వహిస్తారు..మీ అందరికీ శుభాకాంక్షలు..ప్రతి సమావేశం ముగింపు లో జై తెలంగాణ అనాలని అధికారికంగా చేస్తామని వరంగల్ తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో చెప్పాను..



## ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు

### దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధించాలి

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందల శామ్యూల్

తుంగతుర్తి ప్రతినిధి జులై 4 జన సముద్రం న్యూస్తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, అతని జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకను పురస్కరించుకొని మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో గురువారం భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు నన్నబోయిన సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భాగంగా కొందరి చేతిలో ఉన్న వేలాది ఎకరాల భూమిని వారి చేతిలో నుంచి విముక్తి కల్పించి పేదలకు పంచిన గొప్ప పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఆయన సేవలు నేటికీ ఎన్నటికీ చిరస్థాయిగా నిలుస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో...... కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్,రావులపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చింతకుంట్ల ప్రభాకర్, మాజీ ఎంపిటిసి చింతకుంట్ల బాబు, మాజీ సర్పంచ్ వయ్యా భాస్కర్, జిల్లా నాయకులు దాసరి శ్రీను, మిట్టగడుపుల అనుక్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, పచ్చిపాల వెంకన్న,వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూతం లింగయ్య యాదవ్, ఎన్ ఎస్ యు ఐ కోఆర్డినేటర్ కొండ రాజు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## రోశయ్య అడుగుజాడల్లో నడుద్దాం

### నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ

వెల్దండ,జులై,05(జనసముద్రం న్యూస్)దివంగత ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ ఆర్యవైశ్యుల అభ్యున్నతికి నిరంతరం కృషిచేసిన మహనీయుడు రాజకీయాల్లో అజాత శత్రువు కొనిజేటి రోశయ్య అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనించాల్సిన అవసరం ఉందని నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ అన్నారు రోశయ్య జయంతి సందర్భంగా గురువారం వెల్దండ మండల కేంద్రంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ, వెల్దండ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, వెల్దండ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ రోశయ్య ముఖ్యమంత్రిగా గవర్నర్గా మంత్రిగా రాజకీయాల్లో విభిన్న శైలిలో వ్యవహరించి అజాతశత్రువుగా గడించారని ఆయన అడుగుజాడల్లో నడుద్దామని రామకృష్ణ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కల్మచర్ల రమేష్ అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ఉపాధ్యక్షుడు దొంతు శ్రీనివాస్, వెల్దండ మండల సంఘం అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు పూరి వజ్ర లింగం జూలూరు బాలస్వామి కుమారస్వామి పూరి రమేష్ జగదీశ్వర్ ఉప్పు శ్రీను సైదులు బాదం పాండు పురుషుల కుమార్ రాఘవేందర్ కృష్ణ బిక్కుమాండ్ల శ్రీనివాస్, సంతోష్ తోపాటు పలువురు పాల్గొన్నారు

## విద్యాసంస్థలు బంద్ విజయవంతం అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ సక్సెస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 4 స్వచ్ఛందంగా బంద్ ప్రకటించిన ప్రవేట్ పాఠశాలల,కళాశాలల యాజమాన్యాలువిద్యార్థులతో కలిసి భారీ ర్యాలీఈ సందర్భంగా , ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్, వి జె ఎస్ జిల్లా కన్వీనర్ ఇరుగు మనోజ్,ఏఐవైఎఫ్ కార్యదర్శి ప్రవీణ్, మాట్లాడుతూ.కేంద్రంలో లక్షల రూపాయలకు నీట్ పరీక్ష పత్రాలు లీకేజి చేసి 24 లక్షల మంది జీవితాలతో ఎన్ టి ఏ ఏజెన్సీ చెలగాటం ఆడిందని దేశవ్యాప్త ఆందోళనలు జరిగిన దేశ ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదని బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్న పరిస్థితి ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు విద్యార్థులకు సమాధానం చెప్పాలన్నారు నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాం ను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని కోచింగ్ సెంటర్లు పేరుతో కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిట్ రాసిన విద్యార్థులకు న్యాయం




చేయాలని డిమాండ్ చేశారు...కేంద్రం విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు బల్లేం చంటి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ వెంకటేష్,అశోక్ ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్,హస్మ,చందు, వికాస్, మహేష్ పాల్గొన్నారు

## దొడ్డి కొమరయ్య వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

### డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి జనసముద్రం జులై 4: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాయిధరైతంగా పోరాటానికి రక్త తర్పణం చేసి అంకురార్పణ చేసిన దొడ్డి కొమరయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో దొడ్డి కొమరయ్య 75వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి మల్లి బాబు యాదవ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నాటి నైజాం పరిపాలనకు, వెట్టి చాకిరి నిర్మూలనకు, అరాచకాలు సృష్టిస్తున్నరజాకార్ల పాలనకు విసునూరు దేశముఖ్ రామచంద్ర రెడ్డి దొరల పాలనకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ఎర్ర జెండా నీడలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అగ్ర భాగాన నిలిచి దొరల గడీలను బద్దలు కొట్టే క్రమంలో తుపాకీ తూటాలకు బలి అయిన దొడ్డి కొమరయ్యఈనాటి ప్రతి ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచారని, తెలంగాణను గుర్తుచేసుకున్నప్పుడల్లా మొట్టమొదట దొడ్డి కొమరయ్యను గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలందరికీ ఉందని మల్లి బాబు యాదవ్ అన్నారు.ఈ



కార్యక్రమంలో బీసీ మండల సంఘం నాయకులు మేకల మల్లిఖార్జున రావు, బానోత్ నరసింహ నాయక్, శీలం పుల్లయ్య బద్దల శేఖర్, గురెష్,మేకపోతుల మహేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, చింతల వెంకయ్య, రాయల నాగ శంకర్, దేరంగుల తిరపయ్య, గుండ్ల ఆనందరావు నల్లబెల్లిఅన్వేష్,బానోత్ రవి,గుండ్ల రమేష్, జల్ల రవి,పగిడిపల్లి నాగరాజు,చల్ల బుచ్చిబాబు,పందుల బాబు,చల్ల మల్లయ్య, ద్వారా రమేష్ పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను వెంటనే రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలి

### కొండరాజు (ఎన్ ఎస్ యు ఐ) రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్

తుంగతుర్తి ప్రతినిధి జులై 4 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షలు లో జరిగిన అవకతవకలపై విద్యార్థి మరియు యువజన సంఘాలు(NSUI,PDSU,AISF,SFI,AIYF,DYFI) దేశవ్యాప్తంగా 4 తేదీన విద్యాసంస్థలకు పిలుపునిచ్చాయి దీనిలో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండా రాజు మాట్లాడుతూ...... కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను వెంటనే రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలిఈనెల 6 తేదీన నీట్ కౌన్సిలింగ్ జరిగే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలినీట్ పరీక్ష పేపర్ లీకేజీ, పేపర్ నమ్ముకోవడం పైకి కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడం చాలా దారుణంఅలాగే కేంద్ర ప్రభుత్వం సంస్థను వెంటనే రద్దు చేయాలి24 లక్షల మంది నీట్ ఎగ్జామ్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలి అఖిలపక్ష విద్యార్థి సంఘాలు బందుకు



సహకరించిన విద్యా సంస్థలకు ధన్యవాదాలు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కార్యక్రమాలు మరింతగా చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో..... కాంగ్రెస్ మైనార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్కే మస్తాన్, బొం కూరిరంజిత్, మరికంటి అశోక్, ఆడెపు ప్రసాద్, షేక్ పాషా, సైదులు, సందీప్ పాల్గొన్నారు



## వంగవీటి రంగా జయంతి వేడుకలను

### ఘనంగా నిర్వహించిన మున్నూరు కాపు సంఘం

జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మున్నూరు కాపు సంఘం అధ్వర్యంలో వంగవీటి రంగా 77 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళు లర్పించారు. నాయకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు ప్రకాష్ రావు మాట్లాడుతూ వంగవీటి రంగా పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. కుల మత రాజకీయాలకు అతీతమైన నాయకుడని కొనియాడారు. రంగా పేద ప్రజల ఆశాజ్యోతి అని, ఆయన జీవితం అంతా పేదల కోసం అంకితం చేశారన్నారు. రంగా ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని, రంగాపై అభిమానంతో తరలివచ్చిన అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో. సంగీతం బుల్లయ్య. తాడేపల్లి రవి. పాశం రామారావు. చిన్నంశెట్టి సత్యనారాయణ కురిసెట్టి నాగబాబు నాయుడు. చిన్నంశెట్టి సురేష్. కొరసిక రామకృష్ణ. బండారు చంద్రశేఖర్.పసుపులేటి ఫణింద్ర. కర్నాటి నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు



## అమ్మ పేరుతో ఒక మొక్క

జన సముద్రం న్యూస్ హుజరాబాద్ జూలై 4:బీజేపీ రాష్ట్ర పార్టీ సూచన మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని ఈనెల 6వ తేదిన భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా కార్యకర్తలు నాయకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కార్యక్రమ కన్వీనర్ రావుల వేణు పట్టణ ప్రధాన కార్యదర్శి తుర్పాటి రాజు జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ పట్టణ ఉపాధ్యక్షులు యాంసాని శశిధర్ యాళ్ల సంజీవరెడ్డి పోతుల సంజీవ్ శక్తి కేంద్ర ఇన్చార్జ్ కోలిపాక వెంకటేష్ బూత్ అధ్యక్షులు క్యాస వెంకటేష్ ఆవుల సదయ్య అయిత సందీప్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## విద్యాసంస్థల బంద్ విజయవంతం

### నీట్ పరీక్ష మరల నిర్వహించాలి

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జూలై 4: NEET మరియు NET పరీక్షల ప్రశ్న పేపర్ల లీకేజీలను నిరసిస్తూ వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ లో భాగంగా హుజురాబాద్ మండలం మరియు, జమ్మికుంట మండల వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, సహాయ కార్యదర్శి కేశబోయిన రాము, జిల్లా ఉపాధ్యక్షులు పొడిశెట్టి అభిలాష్, NSUI జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్, జిల్లా కార్యదర్శి అభిలాష్, గాలిబ్ నరేష్, PDSU జిల్లా కోశాధికారి కెంసరపు రవితేజ పాల్గొన్నారు. విద్యార్థి నాయ కులు మాట్లాడు తూమరియు పరీక్ష పేపర్ల లికేజ్ వలన నష్టపోయి ఆందోళన చెందు తున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు పూర్తి స్థాయి భరోసా కల్పించడంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా 24 లక్షల మంది రాసిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు కేంద్ర ప్రభుత్వామే బాధ్యత వహించాలని, పేపర్ లీకేజీ పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చే సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజీ వలన నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, నేషనల్ టెస్ట్ ఏజెన్సీ ఎన్.టి.ఏ ను రద్దు చేయాలని, పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీకేజీ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు, విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని, నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు రోహిత్, రాహుల్, సన్నీ , నాగా, సందీప్, కార్తీక్, నితిన్, అభిలాష్, నరేష్, వంశీ, రంజిత్, సందీప్, సోహేల్, తదితరులు పాల్గొన్నారు



## విద్యాసంస్థలు బంద్

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట జనసముద్రం న్యూస్ జులై 4నీట్ లీకేజ్ వ్యవహారంపై పూర్తిగా విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను గురువారం మూసివేయించారు నీటి పరీక్షను రద్దుచేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర శాఖ బంధు పిలుపుమేరకు గురువారం మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాల బంద్ చేయించారు.



## సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలి

జనసముద్రం న్యూస్.అశ్వారావుపేట పట్టణంలోని స్థానిక రైతు వేదిక వద్ద ప్రత్యేక మహాజన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో రైతు భరోసా పై సూచనల సలహాల కార్యక్రమం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు చెన్నం శెట్టి సత్యనారాయణ మరియు పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం భీడు భూములకు గుట్టలుకు అనేక వందల ఎకరాలు భూస్వాములకు రైతుబంధు అందించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు అశ్వరావుపేట పట్టణ రైతు మొగళ్ళపు చెన్నకేశవరావు మాట్లాడుతూ రైతులందరికీ పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పిస్తే బాగుంటుందని రైతులకు 10 ఎకరాల లోపు సన్న చిన్న కారు రైతులకు ఇవ్వాలని అన్నారు అశ్వారావుపేట పట్టణ రైతులు మాట్లాడుతూ సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జలిపల్లి శ్రీరామ్ మూర్తి తుమ్మ రాంబాబు జిజార్పు శ్రీరామ్ మూర్తి వ్యవసాయ అధికారి ఏడి అఫ్జల్ బేగం అశ్వారావుపేట మండల వ్యవసాయ అధికారి ఏవో నవీన్ కుమార్ వ్యవసాయ సహకార సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు



## కవి దాశరథి కృష్ణమాచార్యులు శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 4 మహబూబాబాద్ లో దాశరథి శత జయంతి ఉత్సవాల ప్రారంభసభ...ఈ..నెల 22న మహబుబాబాద్ లో..నా తెలంగాణ కోటిరతణాలవీణ అని గర్వంగా ప్రకటించి, తెలంగాణ ఉద్యమానికి ప్రేరణనందించిన కవి దాశరథి కృష్ణమాచార్యులు శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ, కవి, రచయిత గాయకుడు దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు లు కోరారు. మహబూబాబాద్ లోని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు క్యాంపుకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. దాశరథి శత జయంతి ఉత్సవాల ప్రారంభసభను ఈనెల 22న మహబూబాబాద్ లో ఘనంగా నిర్వహిస్తామన్నారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన సాహిత్య రచయితలతో సంఘాల వారితో చర్చించి నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ ఉత్సవాల్లో అన్నిరంగాల, రాజకీయపక్షాల ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ..విలేకరల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, బిఆర్ఎస్ బిఆర్ఎస్ నాయకులు మంగళంపెల్లి కన్నా, వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత ఐటిఐ ప్రవేశాల దరఖాస్తుకు జూలై 15 వరకు గడువు .......... ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ. నరసింహాచారి

జనసముద్రం : జులై 4 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో మిగిలి ఉన్న సీట్ల కోసం రెండవ విడత ప్రవేశాలకు జూలై 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ. నరసింహాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలలో 2024-25వ విద్యా సంవత్సరం ప్రవేశాలకు మిగిలి వున్న సీట్ల కోసం రెండవ విడత 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ పదవ తరగతి మెమో, బోనఫైడ్, క్యాస్ట్, ఆధార్, టిసి, ఇతర ధ్రువపత్రాలను స్కాన్ చేసి వెబ్ సైట్ నందు 100 రూపాయల వెరిఫికేషన్ ఫీజు చెల్లించి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమ సొంత సెల్ ఫోన్ నెంబర్ ఈ-మెయిల్ ఐడి ఉపయోగించాలని , దరఖాస్తు చేసినపుడు ఉపయోగించి నటువంటి ఫోన్ నెంబర్, ఈ-మెయిల్ ఐడిలను ఐ.టి.ఐ పూర్తయ్యే వరకు మార్చకూడదని, మార్చినచో అడ్మిషన్ క్యాన్సిల్ అయ్యే అవకాశంఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ ఐ.టి.ఐ లలో ఆప్షన్లను ఎంచుకోవాలని , ఇట్టి అభ్యర్థులు సద్వినియోగం చేసు కోవాలని నరసింహాచారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.







జనసముద్రం చిన్నంబావి/జూలై 04

చిన్నంబావి మండలం పెద్ద దగడగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాలకృష్ణ యాదవ్ గారి కుమార్తె జ్ఞాన ప్రసన్న పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ మరియుపెద్దదగడ సర్పంచ్ సురేందర్ సింగ్,రజినీ, జగదీష్,కురుమూర్తి,నరేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎన్టీఏ ను రద్దు చేసి కేంద్ర,రాష్ట్ర విద్యాసంస్థలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి-సందెల రాజేష్

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్:-భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ),బీబీనగర్ మండల కమిటీ,జాతీయ కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా మెడికల్ విద్యార్థులకు నిర్వహించే ప్రవేశ పరీక్షలో జరిగిన అవకతవతకలను నిరసిస్తూ,జాతీయ పరీక్షల సమగ్రతను కాపాడాలని,కేంద్ర, రాష్ట్ర విద్యాసంస్థలలో సమస్యలు పరిష్కరించాలని నేడు బీబీనగర్ మండల కేంద్రంలో బంద్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సందెల రాజేష్ మాట్లాడుతూ వివిధ డిమాండ్ లను ప్రకటిస్తూ ఎన్టీఏ ను రద్దు చేయాలని,నీట్, యూజీసీ-నెట్, సిఎస్ఆర్ యూజీసీ కంబైన్డ్ నెట్ అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని,కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి అదేవిధంగా జాతీయ పరీక్షల సమగ్రతకు కృషి చేయాలి,సంస్థల స్వయంప్రతిపత్తిని కాపాడాలని మరియు ఉమ్మడి జాబితాలోని అంశమైన విద్యపై రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను లాగేసు కొని,విద్యపై పూర్తి నియంత్రణ కోసం యత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ నీట్ కౌన్సిలింగ్ వెంటనే ఆపివేయాలని మరియు ఇటీవల పిహెచ్ఎ అడ్మిషన్ల భర్తీకై నెట్ స్కోర్ కంపల్సరీ నిబంధనను ఎత్తివేసి కేంద్ర, రాష్ట్ర విద్యాసంస్థలలో సమస్యలు పరిష్కరించాల నిపెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజురియంబర్స్మెంట్లు వెంటనే విడుదల చేయాలి మరియు నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేసి ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీకి ని



యంత్రణ చట్టం తెచ్చి, అధిక ఫీజులను నియంత్రించి దేశంలో పాఠశాలల మూసివేతను విరమించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు లోకదాసు పవన్,ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు దేశం విజయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ, గౌతమ్, పవన్ మరియు ఎన్ఎస్యుఐ నాయకులు పాల్గొన్నారు.

# ఐఐటి,నీట్ విద్యా విధానంపై అవగాహన సదస్సు

### -ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్.కూర.రామ్మోహన్ రెడ్డి (మాజీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు తెలంగాణ రాష్ట్రం)



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్లో ఐఐటి,నీట్,విద్యా విధానం పై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ కూర.రామ్మోహన్ రెడ్డి (మాజీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు తెలంగాణ)అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొట్టమొదటిసారిగా ఐఐటీ నీట్ శిక్షణ సంస్థ ప్రారంభించి మూడవ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంలో విజ్ఞాన్ హై స్కూల్ యాజమాన్యని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు మ్యాథ్స్,ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ బోధించి అధ్యాపకులను అభినందిస్తూ,విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడంలో మీ పాత్ర కీలకమైందని అన్నారు.మారుతున్న విద్యా విధానంలో భాగంగా విషయ పరిజ్ఞానంలో మెలికలను వివరిస్తూ ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను గమనించి,వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ప్రోత్సహించాలని అధ్యాపకులను కోరారు.ఈ సంస్థ అభివృద్ధి కోసం అన్నివేళలా సలహాలు సూచనలు అందించేందుకు తమ కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి ఈ అవగాహన సదస్సుకు విచ్చేసి అధ్యాపకులకు సలహాలు,సూచనలు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ పగిడాల పురెందర్ రెడ్డి,అధ్యాపకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు,బ్యాంకర్లు కృషి చేయాలి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 4 గురువారం నాడు, కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని బ్యాంకర్లు, అధికారులతో జిల్లా స్థాయి డిసిసి -డిఎల్ఆర్సి సమీక్షా సమావేశం లిడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ఆర్.సత్యనారాయణ మూర్తి, అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు సమిష్టిగా కలిసి పనిచేయాలని సూచించారు, తద్వారా క్షేత్రస్థాయిలో సంబధిత లబ్ధిదారులకు మేలు జరుగుతుందన్నారు. రైతులకు ఋణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాలు, స్వశక్తి సంఘాల ఋణాల రికవరీలు సకాలంలో చేయాలన్నారు.2024-25 సంవత్సరంనకు జిల్లా రుణాల లక్ష్యం 4581, కోట్లు, పంట ఋణల లక్ష్యం 1847, కోట్లు, అన్నారు. అనంతరం బ్యాంకర్ల వారీగా వివిధ శాఖల ద్వారా అందిస్తున్న రుణాల మంజూరు, లక్ష్యాలు గురించి సమీక్షించారు, ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అన్నీ బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు పక్కాగా ప్రణాళికలు చేయాలన్నారు.ఈ సమావేశంలో నాబార్డ్ ఏజిఎం చంద్రశేఖర్, ఆర్బీఐ ప్రతినిధి డియోజిత్ భర్వ, డివిహెచ్చో మరియాన్న, సంబధిత జిల్లా అధికారులు, పాల్గొన్నారు,



## విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసిన డా.ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసంద్రం న్యూస్ భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఓల్డ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జెడ్.పి.హెచ్.ఎస్ అనంతరం వారి సహకారంతో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారి సౌజన్యంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఇతరత్రా ఏ అవసరాలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఖచ్చితంగా పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓల్డ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్,రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎండి.సలీమ్, అసోసియేషన్ అధ్యక్షులు పక్కిరు కొండల్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్,గ్రామ సెక్రెటరీ వెంకటేష్,అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఓరుగంటి రమేష్,పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటేష్,మరియు పాఠశాల చైర్మన్,మాజీ వార్డ్ మెంబర్స్ మరియు,విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.





## పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు

### ముఖ్యఅతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో

ఎల్కతుర్తి జులై 4 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం ఎంపీపీ మేకల స్వప్న వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కదారి రాజు పలువురు ఎంపీటీసీలు పదవి విరమణ చేసిన సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ మాట్లాడుతూ ప్రజా సేవే తమా లక్ష్యంగా పనిచేస్తూ గడిచిన ఐదు సంవత్సరాలు విజయవంతంగా ప్రజాసేవలో నిమగ్నమై ప్రజా సేవ చేస్తూ ప్రజల మనసు గెలుచుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్ సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవుల తిరుపతి సీనియర్ నాయకులు బోయినపల్లి రాజేశ్వరరావు దేవేందర్ రావు దుగ్యాని సమ్మయ్య వేముల సమ్మయ్య వేముల శ్రీనివాస్ నడిపెల్లి ప్రేమ్సాగర్ రావు సాతూరి చంద్రమౌళి వెంకన్న కోరే రాజ్ కుమార్ ఎంజాల కృష్ణ సాయి దూలం సుధాకర్ హింగే బాస్కర్ తదితరులు శాలువాతో సత్కరించి ఘనంగా పదవి విరమణ శుభాకాంక్షలు పలికారు

## బ్యాంకు రుణాలను వినియోగించుకోవాలి



జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, జూలై 4బ్యాంకు రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జన్నారం శాఖ మేనేజర్ ఫణిం దర్ రెడ్డి సూచించారు. గురువారం జన్నా రం మండల కేంద్రంలో రైతులకు బ్యాంకు అం దిస్తున్న వివిధ రుణాలపై అవగాహన కల్పించారు. తమ బ్యాంకు ద్వారా రైతులకు వ్యవసాయ రుణాలతో పాటు వ్యవసాయ పరికరాల రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్ని రుణాలను రైతులు సద్వినియోగం చేసుకొని సకాలంలో తిరిగి చెల్లించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమురయ్య కురుమ 78వ వర్ధంతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 4 మహబూబాద్ జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య కురుమ 78వ వర్ధంతి సందర్భంగా నెహ్రూ సెంటర్ లో వర్ధంతి నిర్వహించడం జరిగింది జిల్లా అధ్యక్షులు చీర అశోక్ కురుమ మాట్లాడుతూ దొడ్డు కొమురయ్య రజాకార్లకు దొరలకు పెత్తందారులకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటం చేయడం జరిగింది అంతేకాకుండా వెట్టి చాకిరి విముక్తి కోసం తమ ప్రాణాలను అర్పించడం జరిగింది 1946లో పెత్తందారులు దొంగచాటుగా కొమురయ్య గొర్ల కాస్తుండగా కాల్చేపడం జరిగింది దొడ్డు కొమురయ్య వీరమరణాన్ని తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ ప్రజలు తెలంగాణ యువత స్ఫూర్తిగా తీసుకొని మరి దొడ్డు కొమురయ్య ఆశయం నెరవేర్చాలని కోరుకుంటూ దొడ్డు కొమురయ్య వర్ధంతిని జయంతిని ప్రతి గ్రామాల్లో ప్రతి జిల్లాలలో మండల కూడా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌండ్ల యాదగిరి ముదిగిరి కుమార్ స్వామి మంగ ప్రభాకర్ బండి వెంకన్న ముదిరి మల్లయ్య గౌండ్ల కళ్యాణ్ కోరే రంజిత్ కుండే అశోక్ అన్న రమేష్ మరియు కురుమ కుల బంధువులు పాల్గొనడం జరిగింది



## కమ్యూనిటీ హాల్ శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామంలో మందుల వారి కమ్యూనిటీ హాల్ (11.64లక్షలు) శంఖుస్థాపన కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య,ఎంపీటీసీ,గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరి తాండూర్ సీఐ కుమారస్వామి

జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, జులై 4, వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా కనబడే విధంగా అమర్చుకోవాలని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి అన్నారు .ఐబీ కేంద్రంలో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తో కలిసి వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టి నంబర్ ప్లేట్ సరిగ్గా లేని వాహనాలను సర్కిల్ కార్యాలయానికి తరలించి వాహన యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ద్విచక్ర, ఆటో, నాలుగు చక్రాల వాహనాలతో పాటు భారీ వాహనాల కైనా తప్పనిసరిగా నంబర్ ప్లేట్ కనబడే విధంగా అమర్చుకోవాలని లేని యెడల పోలీసు శాఖ తరపున నిర్వహించే తనిఖీ సమయములో పట్టుబడితే అట్టి వాహనానికి జరిమానా విధించడం జరుగుతుందన్నారు .ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు లేదా చోరీకి గురైన తదితర కారణాలకు నంబర్ ప్లేట్ సరిగా ఉంటే అట్టివాహనాన్ని మనం గుర్తించడం జరుగుతుందని ఆయన తెలిపారు .వాహన తనిఖీ సమయంలో తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సి. ఐ.తెలిపారు. నంబరు ప్లేట్ సరిగ్గా లేని వాహనాలను స్టేషన్కు తరలించి నంబర్ ప్లేటు అమర్చిన తర్వాత మళ్లీ వాహన యజమానికి అప్పజెప్పడం జరిగిందని సి. ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్,పోలీసు సిబ్బంది ఉన్నారు.



## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిసిపి

జన్నారం మండల విలేఖరి జన సముద్రం న్యూస్, జులై 4

జన్నారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ మంచిర్యాల డిసిపి భాస్కర్ తనిఖీ చేశారు. గురువారం సాయంత్రం ఆయన జన్నారం పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అలాగే మండలంలో శాంతి భద్రతల పరిరక్షణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లోనే ఉంటా ఎంపీపీ ప్రణయ్

జన సముద్రం దినపత్రిక ప్రతినిధి, జులై 4, మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పదవి విరమణ సభకు ఎంపీటీసీలు , జెడ్పిటిసి, కో ఆప్షన్ మెంబర్ మండల అధికారులు హాజరయ్యారు. 2019 నుండి 2024 వరకు ప్రజలకు సేవలు అందించినందుకు గాను అధికారులు జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ చేసిన ప్రజల్లోనే ఉంటామని ఎంపీపీ ప్రణయ్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తమకు ఎంతగానో సహకరించారని అందుకే మండల అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించామని తెలిపారు. ఎంపిటిసిలు మాట్లాడుతూ తాము పదవి విరమణ చేసిన ప్రజా సమస్యలు అధికారులకు తెలియజేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తామని మరలా ఎన్నికలలో పోటీకి సిద్ధంగా ఉన్నామని అన్నారు. జడ్పిటిసి బానయ్య, సిరంగి శంకర్లు మాట్లాడుతూ అధికారంలో వున్న ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేయడంలో ముందుండేవారమని వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరము ప్రతిరోజు కలుసుకుంటామని రాజకీయ పార్టీలు శాశ్వతం కాదని ప్రజలతో అనుబంధమే ముఖ్యమని ఎప్పుడు ఎవరు ఏ పార్టీలో ఉండేది ఎవరికీ తెలియదని అప్పటి రాజకీయ పరిస్థితులను బట్టి మారుతుంటారని ప్రజలు దీనిని గమనిస్తున్నారని అందుకే వ్యక్తులతో అనుబంధం పెంచుకుంటున్నారని



వారన్నారు. పదవి కాలంలో అధికారులను కాస్త కోపగించిన ప్రజల కోసమేనని అర్థం చేసుకొని సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఏ కార్యక్రమం చేసినా పాత్రికేయులు ముందుండేవారని కొనియాడారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ గజానంద్ ,ఎంపీడీవో శ్రీనివాస్, ఎమ్మార్వో ఇమ్రాన్ ఖాన్ ఎంపిటిసి లకు జ్ఞాపికలను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అధికారులతో ముచ్చటిస్తూ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు శ్రీహరి, దాసరి శ్రీనివాస్, సాలిగామా మల్లేష్, ఎంఈఓ వాసాల ప్రభాకర్, ఏపీఎం పోమనంద్, ఎంపీఓ ఆక్తర్, ఎంపీటీసీలు మాసాడి శ్రీదేవి, రజిత, రెబ్బెన యశోద, స్వాతి,శంకర్, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు,తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద122 వర్ధంతి వేడుకలు

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జులై :4

దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 122 లో స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... స్వామి వివేకానంద ప్రపంచ దేశాలకు ఆదర్శమని ఆయన చిన్న వయసులో ప్రపంచ దేశాలకు పరిచయమై యువతకు దిక్సూచిగా నిలిచారు. నేటి యువత అతనిని ఆదర్శంగా తీసుకొని శాంతియుతంగా ఉండాలి. చెడు అలవాటులకు బానిసలకు కాకుండా దేశానికి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లోటి భాస్కరాచారి, రిటైడు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అంకం చంద్రమౌళి, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణమాచారి,చెరిపల్లి జయలక్ష్మి, ముసిని సత్యం, వనం శ్రీనివాసులు,గౌరోజు బ్రహ్మచారి,కూరెళ్ళ రామకృష్ణ, నేతాల వెంకటేష్ తదిత రులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారి బాధ్యతల స్వీకరణ

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ జనసముద్రం న్యూస్ జులై 4ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం పూర్తవడంతోచిన్నశంకరంపేట మండల ప్రత్యేక అధికారిగా విజయ శేఖర్ రెడ్డి గురువారం బాధ్యతలను స్వీకరించారు.



## సమస్యల పరిష్కారానికి కృషి: కిషన్

జన్నారం మండల విలేఖరి, జన సముద్రం, న్యూస్ జూలై 4జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జన్నారం మండల ప్రత్యేక అధికారి కిషన్ అన్నారు. మండల పరిషత్ సభ్యుల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం ఆయనను మండల ప్రత్యేక అధికారిగా నియమించింది. దీంతో కిషన్ గురువారం జన్నారం ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం కార్యాలయం ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జన్నారం ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే.. రైతన్నల ఆత్మహత్యలు ఆపండి

## రైతాన్న రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించండి

## -బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జులై. :4కాంగ్రెస్ సర్కారు పరిపాలనా వైఫల్యం వల్లే రైతు ఆత్మహత్య బలయ్యాడని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి లేక ఆత్మహత్య చేసుకున్న పల్లె రైతుచందంపేట మండలం యాపాలబాయి తండాకు చెందిన కేతావత్ మంగ్త నాయక్ ఆత్మ హత్య చేసుకోవడంపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యేనని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులు పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు అందించిన రైతు బంధు, రైతు బీమా నిలిపివేయడంతోనే మరణమృదంగం మోగుతోందని ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.



## కాంగ్రెస్ పార్టీ అధ్యర్యం లో గంగారం మండల ప్రజాప్రతినిధులకు ఆత్మీయ పదవీవిరమణ వీడ్కోలు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మహబూబాబాద్ 4జూలై 2024 గంగారం మండల కేంద్రం లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆదేశాలతో మండల పరిషత్ జిల్లా పరిషత్ ప్రజాప్రతినిధుల పదవీకాలం విజయవంతంగా ముగిసినందున గంగారం మండల ప్రజపరిషత్ ప్రెసిడెంట్ సువర్ణపాక సరోజన జగ్గారావు జడ్పీటీసీ ఈసం రామ సురేష్ వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర పోతయ్య ఎంపీటీసీ భద్రక్క ప్రభాకర్ కోప్సన్ యస్కె సయ్యద్ లు గురువారం 4 గంగారం మండలం లో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ తరపున జాడి వెంకటేశ్వర్లు అధ్యర్యం లో ఆత్మీయ వీడ్కోలు నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఎంఎంపీ జడ్పీటీసీ వైస్ ఎంపీపీ ఎంపీటీసీ కొప్సన్ ప్రజాప్రతినిధులు మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని మండల అధ్యక్షులు కొనియాడారు భవిష్యత్ లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని చెప్పారు పదవీవిరమణ పొందిన ప్రజాప్రతినిధులను పూలమాల శాలువా మెమో%శీ%టోలతో సత్కరించారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మడిగా పోతయ్య ప్రధానకార్యదర్శి రాదరపు కొమరయ్య కమలసను సారయ్య నర%ం%క్క సమ్మయ్య సాంబయ్య ముడిగ విజయ్ సేవలల్ రామస్వామి శ్రీరాములు సురేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు




## పేరుకే రాజకీయ నాయకులు...!-చేసేవన్నీ చెడ్డీ గ్యాంగ్ పనులు.. ప్రజలు నవ్వుకుంటున్నారు అయ్యా

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఇంటిని జనసేన కార్యకర్తలు ముట్టడి

## మున్సిపాలిటీ నిధులతో తిరుపతిలో తమ సొంత ఇంటికి రోడ్డు, పాలకొండలోని ఎర్రచందనం నేపాల్ లొ దొరకడం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 4 జనసముద్రం న్యూస్ తిరుపతిలోని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంటిని జనసేన నాయకులు ముట్టడించారు... దీంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పెద్దిరెడ్డి ఇంటికి మున్సిపాలిటీ నిధులతో రోడ్డు వేశారని ఆరోపిస్తూ జనసేన నాయకులు నిరసనకు దిగారు. దీంతో పోలీసులు పెద్దిరెడ్డి ఇంటి వైపు వెళ్లకుండా జనసేన నేతలను అడ్డుకున్నారు. మున్సిపాలిటీ అధికారులు రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు...



## శ్రీ గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ముక్కా వరలక్ష్మి రెడ్డి

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూలై 04ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం, వివి కండ్రిగ గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు శ్రీ గంగమ్మ తల్లి జాతరకు హాజరైన ముక్కారూపానంద రెడ్డి గారి సతీమణి ముక్కా వరలక్ష్మి రెడ్డి కార్యక్రమంలో,ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, ఓబులవారిపల్లె నాయకులు వాసుదేవరెడ్డి ,గజేంద్రనాయుడు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో కడప యువతిపై గ్యాంగ్ రేప్

**4 గంటలు కారులో తిప్పుకుంటూ నా నా హింసలకు గురిచేసిన కామాంధులు**

**మానవ మృగాలను నడి రోడ్డు పైన కాల్చి చంపి మహిళలకు రక్షణ కల్పించాలి**

**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 4 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్ల రైల్వే కోడూరు నియోజకవర్గంలోనిఓబులవారిపల్లె మండలం ఎర్రగుంట కోట పంచాయతీలో ఉదయం 10 గంటలకు సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యవర్గ సభ్యులు చిట్వేలి దుర్గ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగినదిఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ మాట్లాడుతూ. కడప యువతి కుటుంబాన్ని పోషించుకోవడానికి కడపలో పనులు లేక కుటుంబాన్ని పోషించుకుండే దానికి ఉద్యోగం కోసంహైదరాబాద్ కు పోయి మియాపూర్ గ్రూప్స్ సన్ సిటీ రియల్ ఎస్టేట్ కంపెనీలో సేల్స్ ట్రైనీగా ఉద్యోగం చేస్తున్న కడప యువతిపై లైంగిక దాడి జరిగింది. అదే కంపెనీలో పనిచేస్తున్న యువకులు సంగారెడ్డి. జనార్ధన్ వీళ్లు సైట్ విజిట్ పేరుతో తీసుకెళ్లి మత్తు మందు ఇచ్చి 4 గంటల కారులో తిప్పుతూ దారుణానికి పాల్పడ్డారు అని అన్నారు కామాంధుల చేతిలో మరో యువతి బలైంది. సైట్ విజిట్ పేరుతో యువతిని కారులో తీసుకెళ్లిన సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు కూల్ డ్రింక్ లో మత్తుమందు ఇచ్చి సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. దాదాపు నాలుగు గంటల పాటు ఆమెను కారులో తిప్పుతూ నా నా చిత్రహింసలకు గురి చేశారు. ఎట్టకేలకు దుర్మార్గులనుంచి తప్పించుకున్న యువతి పోలీసులను ఆశ్రయించడంతో అసలు విషయం బయటపడింది. బాధితురాలి వివరాల ప్రకారం.. కడప నుంచి జాబ్ కోసం హైదరాబాద్‌కు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. మియాపూర్ గ్రూప్స్ సన్ సిటీ రియల్ ఎస్టేట్ కంపెనీలో సేల్స్ ట్రైనీగా ఉద్యోగం చేస్తున్నట్లు వెల్లడించారు. అయితే అదే కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్న యువకులు సంగారెడ్డి.జనార్ధన్. సైట్ విజిట్ పేరుతో కారులో తీసుకెళ్లి దాదాపు నాలుగు గంటల కారులో తిప్పుతూ లైంగిక దాడికి పాల్పడ్డట్లు ఆమె ఫిర్యాదు చేసింది అని అన్నారు. నిందుతుల్లో ఒకడైన సంగారెడ్డి. జనార్ధన్. తోపాటు ఇతరుల నుంచి తప్పించుకుని అదే రాత్రి ఉప్పల్ పోలీసులను ఆశ్రయించినట్లు అన్నారు. ఇటువంటి నరరూప రాక్షసులను మానవ మృగాలను నడిరోడ్డులో గతంలో చంపినట్లు వీళ్లను కూడా అలాగే కాల్స్ చంపాలని భారత కమ్యూనిస్టు పార్టీగా మేము డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో కడప యువతకి న్యాయం జరిగేంత వరకు ఆందోళన కార్యక్రమాలు చేబడదామని తెలంగాణ ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాం

# ఘనంగా స్వామి వివేకానంద 123వ వర్ధంతి వేడుకలు



జనసముద్రంన్యూస్, జూలై 4, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్.శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గం.లకు మాచర్ల ఆర్ అండ్ బి బంగ్లా ఎదురుగా ఉన్న స్వామి వివేకానంద విగ్రహం దగ్గర స్వామి వివేకానంద 123వ వర్ధంతి వేడుకలు మరియు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఉత్సవాలు మరియు స్వాతంత్ర సమరయోధుడు జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య గారి 162 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దలు ,ఆధ్యాత్మిక పరులు, సేవ తత్పరులు అయిన మాచర్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకట దాసు హాజరై ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి మరియు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి, పింగళి వెంకయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ గొప్ప త్యాగశీలి దేశభక్తుడు భారతీయ ఆధ్యాత్మిక పరిమళాలను ప్రపంచ దేశాలకు వ్యాప్తి చేసిన మాతృమూర్తి స్వామి వివేకానంద వేడుకలు శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా ఆనందదాయకమన్నారు. అంతేకాకుండా స్వాతంత్ర సమరయోధుడు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం మన దేశ ప్రజలందరికీ గర్వకారణం అన్నారు. అంతేకాకుండా స్వాతంత్ర సమరయోధుడు జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య 162 వ వర్ధంతి వేడుకలు జరుపుకోవడం కూడా అభినందించదగ్గ విషయం అన్నారు. కావున ప్రజలందరూ ఆ మహానుభావులను స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని మున్సిపల్ కమిషనర్ వెంకట దాసు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి ద్వారా స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెట్టు గోవిందరెడ్డి పేద ప్రజలకు ,సమాజానికి, దేశానికి చేస్తున్న సేవలను కమిషనర్ వెంకట దాసు కొనియాడారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ మహానుభావులు కన్న కలలు నెరవేరాలంటే వారి ఆశయాలను కొంతమేరకైనా నిజజీవితంలో ఆచరించి చూపినప్పుడే సాధ్యపడుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి సెక్రటరీ పోలిశెట్టి పుల్లారావు , షేక్ చినలాలు సాహెబ్ , రామచంద్ర రావు , రామయ్య మరియు కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధిరాని జగన్

**ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి**

**పిన్నెల్లి సోదరుల పరారీలో పులివెందుల ఎమ్మెల్యేను విచారించాలి**



జనసముద్రంన్యూస్, జూలై 4, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల, వెల్దుర్తి.వైయస్ఆర్సీపీని 11 సీట్ల కే పరిమితం చేసినా ఆ పార్టీ నాయకుడు పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి కి బుద్ధి రాలేదని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మాచర్లలో అరాచకం సృష్టించి నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పిన్నెల్లి రామ కృష్ణారెడ్డిని పరామర్శించి అనంతరం ఆయన చేసిన వ్యాఖ్యలు సత్య దూరంగా ఉన్నాయని అన్నారు. రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కారంపూడి ఎస్సైగా విధులు నిర్వర్తించిన విషయాన్ని పులివెందుల ఎమ్మెల్యే తెలుసుకొని మాట్లాడితే బాగుండేది అన్నారు. ప్రతిపక్ష హోదా దక్కని ఇవ్వకుండా ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పిన వైసీపీ నేతల్లో మార్పులు రాలేదని అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో మారణ హోమం సృష్టించినప్పుడు మానవత్వంతో అప్పటి ముఖ్యమంత్రి హోదాలో స్పందించని పులివెందుల ఎమ్మెల్యే విహారయాత్రలకు వెళ్లి ఇప్పుడు పరామర్శించడం పట్ల పులివెందుల ఎమ్మెల్యే పాత్ర కూడా పల్నాడు లో జరిగిన మారణకాండలో ఉందనే అనుమానాలకు బలం చేకూరుతుందని అన్నారు. రిమాండ్ ఖైదీని బెయిల్ పై తిరుగుతున్న ఓ రిమాండ్ ఖైదీ పరస్పరం ఓదార్చుకున్నట్లు ఉందన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని చట్టానికి ఎవరు చుట్టాలు కాదని తప్పు చేసిన వారు ఎంతటి వారైనా శిక్షకు గురి కావాల్సిందే అంటూ అధికారంలో ఉండగా చెప్పిన చిలక పలుకులు ఏమయ్యాయని ప్రశ్నించారు. తమకు అనుకూలంగా ఉండే పోలీస్ శాఖలో ఓ ఉన్నతాధికారి ద్వారా పిన్నెల్లి సోదరులు పరారయ్యాయని వార్తలకు పులివెందుల ఎమ్మెల్యే పరామర్శకు బలం చేకూరుతుందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పెట్టిన దొంగ కేసులపై ఇప్పటివరకు స్పందించని జగన్ నిజంగా తప్పు చేసిన రామకృష్ణారెడ్డిని అనుకోని రావటం వైసిపి పార్టీ విధానాన్ని తెలపకనే తెలుపుతున్నారన్నారు. సోషల్ మీడియాలో పోస్టుల పెడితేనే హుటాహుటిన అర్ధరాత్రి అరెస్టులు చేసిన సంఘటనలు గత ప్రభుత్వ హయాంలో చూసామని పిన్నెల్లి సోదరుడిని ఎందుకు ఇప్పటి వరకు అరెస్టు చేయలేదనే అనుమానాలు ప్రజల వ్యక్తం చేస్తున్నారని అన్నారు పులివెందుల ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరుడిని తన ప్యాలస్లలో భద్రంగా దాచిపెట్టినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. పోలీసు ఉన్నతాధికారులు పులివెందుల ఎమ్మెల్యేను విచారిస్తే అసలు విషయాలు వెలుగు చూసే అవకాశం ఉందని ఆయన అన్నారు. మాచర్ల నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించి ప్రజలను నిరంతరం అనేక వేధింపులకు గురి చేస్తూ వేలాది కోట్ల రూపాయలు సంపాదించిన పిన్నెల్లి సోదరులు జగన్ కు శుద్ధ పూసల కనిపించడం పట్ల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేయడం లేదని ఇద్దరు ఇద్దరే అంటూ గుసగుసలాడుతున్నారని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ఓటింగ్ అంశంలో ఈవీఎం లను ధ్వంసం చేసిన వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తి ఈవీఎంల ధ్వంసాన్ని అడ్డుకున్న వ్యక్తిని తీవ్రంగా గాయపరిచి హత్య చేయబోయిన వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్న అంటూ ప్రశ్నించిన మహిళలపై బండ బూతులు తిడుతూ బెదిరింపులకు దిగిన వ్యక్తి పులివెందుల ఎమ్మెల్యేకు శుద్ధపూసలా కనిపించాడా అంటూ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు అని ఎమ్మెల్యే బ్రహ్మ రెడ్డి అన్నారు.




## గ్రామ సభ నిర్వహణలో ప్రజా స్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక ది కీలకపాత్ర

జన సముద్రం న్యూస్,04జూలై,అనంతపురం.అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక గ్రామసభల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తుంది. ఏ నారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన గ్రామసభకు పంచాయితీ కార్యదర్శి అశోక్ బాబు ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో గారు తదితర శాఖలకు సంబంధించిన ఉద్యోగులు ప్రజలు మండల నాయకులు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక తరపున జిల్లా కమిటీ సభ్యులు అయినటువంటి మిడుతూరు హరీష్ రెడ్డి గారు తన ప్రసంగాన్ని ఇచ్చారు ఇందులో రాజ్యాంగంలో గ్రామ సభల యొక్క విశిష్టత అలాగే సమాచార హక్కు చట్టం గురించి తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ అనంతపురం జిల్లా అధ్యక్షులు కే అల్తాఫ్, ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, కోశాధికారి టీవీ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మిడుతూరు హరీష్ రెడ్డి, బాలకృష్ణ, అనంతపురం రూరల్ మండలం ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక కమిటీ అధ్యక్షులు సంగా ఫణి భూషణ్ పాల్గొన్నారు.



## ఇంటిలిజెన్స్ చీఫ్ లడ్డా ను కలిసిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, జూలై 4, పల్నాడు జిల్లా, మాచర్ల.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇంటిలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్డా ని గురువారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం విజయవాడలోని రాష్ట్ర ఇంటెలిజెన్స్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాచర్ల రాజకీయ పరిస్థితుల గురించి వివరించారు.



## కురపాటి. జస్విక్ పుట్టినరోజు వేడుకలు ,అన్నదానం

రైల్వే కోడూరు , జన సముద్రం న్యూస్ జూలై 04ఆంధ్రప్రదేశ్ , తిరుపతి జిల్లా వెంకటగిరి వాస్తవ్యులు రైల్వే కోడూరు పట్టణం నివాసులు ప్రముఖ కంపెనీ నందు సాఫ్ట్వేర్ ఉద్యోగులుబిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగానరసరావుపేట నివాసులుఅన్నమయ్య జిల్లాఆంధ్ర ప్రదేశ్ ఓంకార్, మమత దంపతుల ముద్దుల కుమారుడు ప్రథమ పుట్టినరోజు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం కాశీనగరం అప్పారావు సర్కిల్ ముక్కావారి పల్లి క్రాస్ నుండి 2.5 కీ . మీ ఓబులవారిపల్లి మండలం నందు 04/07/2024 మధ్యాహ్నం12.30 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు పుట్టినరోజు వేడుకలు కేక్ కటింగ్ అనంతరం చిన్నారులకు దివ్యంగులకు వృద్ధులకు కేకు మరియు స్వీట్లు పంపిణీ అనంతరం ప్రత్యేకమైన భోజనాలను జస్విక్ తల్లిదండ్రులు వారి చేతుల మీదుగా చిన్నారులకు దివ్యాంగులకు వృద్ధులకు మరియు బాటసారిలకు వడ్డించా రు ఇలాగే ఎవరైనా పుట్టిన రోజులకు పెళ్లిరోజులకు మరియు ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించవలసిన వారు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ 9703105755, 9014184279




## విద్యాసంస్థల బంద్ కి పిలుపునిచ్చిన విద్యార్థి సంఘాలు

జనసముద్రంన్యూస్, జూలై 4, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బందును జయప్రదం కోరుతూ గురువారం నరసరావుపేటలో విద్యాసంస్థల బంద్ ని విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ వైదన వెంకట్, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి గూండాల హర్ష , ఏఐఎస్ఎఫ్ నాయకులు వాక్య నాయక్ , ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## అల్లూరి కి నివాళి అర్పించిన జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి

జనసముద్రము న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 4ఏలూరు, జులై, 4 : దేశ స్వాతంత్య సంగ్రామంలో సాయుధ పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు నేటి యువతకు ఆదర్శనీయుడని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు స్థానిక కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ బ్రిటిష్ వారి నిరంకుశ పాలనకు మన్యం అటవీ ప్రాంతంలో బ్రిటిష్ ప్రభుత్వంపై గిరిజనులు తిరుగుబాటుకు అల్లూరి నాయకత్వం వహించారని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి దేశ ప్రజల్లో స్వాతంత్య కాంక్షను రగిలించాలన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటం ప్రత్యేకమైనదన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించినటువంటి త్యాగధనుల స్ఫూర్తి తో నేటి యువత దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, ఆర్డీఓ ఎన్ .ఎస్.కె. ఖాజావలి , ఎస్డిసి భాస్కర్, కలెక్టరేట్ పరిపాలనాధికారి కె. కాశీవిశ్వేశ్వర రావు, జిల్లా పర్యాటకాభివృద్ధి అధికారి పట్టాభిరామయ్య,.కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అల్లూరి సీతారామరాజు జయంతి. చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 4ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు యొక్క జయంతిని పురస్కరించుకుని వారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించినారుఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు మాట్లాడుతూ విప్లవ మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు జూలై 4, 1897 ఆంధ్ర ప్రదేశ్, లోభీమవరం వద్దగల మొగల్లులో జన్మించినారు.మరణం: మే 7, 1924 (వయస్సు 25 లేదా 26)– బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా 1922లో రంప తిరుగుబాటుకు నాయకత్వం వహించారు. గెరిల్లా యుద్ధంలో హీరోగా మరియు శక్తివంతమైన వ్యూహకర్తగా గుర్తింపు పొందారు పోడు వ్యవసాయం గిరిజనుల యొక్క హక్కులను గురించి అహర్నిశలు బ్రిటిష్ పాలకులకు ఎదురు నిలిచిన మహా విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారుఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు డిటిసి డిఎస్పీ కే ప్రభాకర్ రావు ఏ ఆరాధన ఎస్పీ ఎన్ఎస్ఎస్ శేఖర్ ఏ ఆర్ డి ఎస్ పి శ్రీహరి ఏ ఆర్ ఆర్ ఐ పవన్ కుమార్ ఆర్.ఎస్.ఐ లు లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మాచర్ల ఎస్సై బత్తుల గోపాల్ పై ఎస్పికి ఫిర్యాదు

**ఎస్పి మలిక గార్గ్ కి ఫిర్యాదు చేసిన ప్రకాశం జిల్లా కంభం మండలం రావిపాడు గ్రామానికి చెందిన ముత్యాలపాటి కోట వెంకట సుబ్బయ్య కుటుంబం**



జనసముద్రంన్యూస్, జూలై 4, పల్నాడు జిల్లా, మాచర్ల.
గత ఏడాది జూన్ లో పల్నాడు జిల్లా రావిపాడు గ్రామానికి చెందిన కోట వెంకట సుబ్బయ్యది 3.75 ఎకరాల పొలం తన భార్య వరలక్ష్మి పేరుతో 37లక్షలకి ఎస్సై గోపాల్ కొనుగోలు చేశారు. కొనుగోలులో భాగంగా 24 లక్షలు ఎస్సై గోపాల్ చెల్లించారు. మిగిలిన 13 లక్షలు ఇవ్వడం లేదని బాధితులు ఆరోపించారు. విచారణ జరిపి న్యాయం చేయాలని ఎస్పి మలిక గార్గ్ ని బాధితుల వేడుకొన్నారు.
మిగిలిన డబ్బులు అడిగితే చంపేస్తామని ఎస్సై అన్న వైసీపీ ఉపసర్పంచ్ ఈశ్వరయ్య బెదిరిస్తున్నాడని వెంకట సుబ్బయ్య భార్యాభర్తల ఆరోపిస్తున్నారు.
ప్రస్తుతం ఎస్సై బత్తుల గోపాల్ మాచర్లలో విధులు నిర్వహిస్తున్నాడు.

# నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలి
## కర్నూలు జిల్లా కురువ సంఘము డిమాండ్



జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు :
కర్నూలు జిల్లా నందవరం మండలం జోహరాపురం గ్రామస్తులు కురువ మల్లేష్,కురువ నాగేంద్ర,కురువ పరమేష్ మహిళలు సరస్వతమ్మ,పెద్ద రాములమ్మ కురువ సామాజిక వర్గానికి చెందినవారు పొలం విషయంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సంజీవరెడ్డి,బాలు రెడ్డి,అర్జున్ రెడ్డి, రాఘవరెడ్డి,రామకృష్ణ రెడ్డి తదితరులు కొడవళు ,,రాడ్లు,కర్రలతో దాడి చేసీ తీవ్రంగా గాయపరిచారు ప్రస్తుతం గాయపడిన బాధితులకు రక్షణ కల్పించాలని ఎస్పీ గారిని కోరారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు కర్నూలు జిల్లా కురువ సంఘము నాయకులు తవుడు శ్రీనివాసులు ,బి సి .తిరుపాలు ,పెద్దపాడు పుల్లన్న ,రాయలసీమ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ ,మదాసికురువ సుంకన్న తదితరులు కర్నూలు హాస్పిటల్ కు చేరుకుని బాధితులను పరామర్శించడం జరిగింది,అలాగే సర్వజన వైద్యశాల అధికారులను కలిసి మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది.


# మండల ప్రజా పరిషత్ కార్యాలయం - జీలుగుమిల్లి లో పోలవరం ఎమ్మెల్యే
## చిర్రి బాలరాజు అధికారులతో సమీక్షా సమావేశా కార్యక్రమం





జనసముద్రం న్యూస్, జూలై 04,
కొయ్యలగూడెం మండల రిపోర్టర్:
పోలవరం నియోజకవర్గం, ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి లో పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు అధికారులతో సమీక్షా సమావేశా కార్యక్రమం చేయడం జరిగింది.
**ఎమ్మెల్యే మాట్లాడుతూ...**
సెంక్షన్ ఆర్డర్ లో ఉన్న వర్కున్ని త్వరితగతన పూర్తి చేయాలనీ, రికార్డ్స్ కరెక్ట్ గా పొందుపర్చాలి..ఎప్పుడు.. ఎక్కడ తనిఖీ చేస్తానో తెలియదు అందరు క్రమశిక్షణ గా ఉద్యోగా బాధ్యతలు నిర్వర్తించాలని... నెంబర్ 1 మండలం గా రూపు రేకలు మారేటట్లు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ ఆదేశించారు,
ఈ కార్యక్రమం లో మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, MPDO, ఆఫీస్ సిబ్బంది, MRO, ఆఫీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు,NDAకూటమి నాయకులు, మండల విలేకర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసిలపై దాడి చేసిన అగ్రవర్ణాల నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగాశిక్షించాలి :
## ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్: గుడిసె శివన్న, కొత్తపల్లి దేవేంద్ర



జనసముద్రం న్యూస్, జూలై 04,
,, పెద్దకడబూరు :
కర్నూలు జిల్లా నందవరం మండలం జోహరాపురం గ్రామస్తులను వెటకోడవల్లుతో దాడి చేసిన అగ్రవర్ణాల వారిని కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శివన్న జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి దేవేంద్ర డిమాండ్ చేశారు. పోలం విషయంలో కురువ మల్లేష్,కురువ నాగేంద్ర,కురువ పరమేష్ మహిళలు సరస్వతమ్మ,పెద్ద రాములమ్మ కురువ సామాజిక వర్గానికి చెందినవారు పొలం విషయంలో అగ్రవర్ణాలకు చెందిన సంజీవరెడ్డి,బాలు రెడ్డి,అర్జున్ రెడ్డి, రాఘవరెడ్డి, రామకృష్ణ రెడ్డి తదితరులు కొడవళ్లు,రాడ్లు,కర్రలతో దాడి చేసిన అగ్రవర్ణాల వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీ గారిని కోరారు.

# మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**- నీట్ లీకేజీ పై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకుల పై అక్రమ కేసులను ఎత్తివేయాలి**
**-తక్షణమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్:ఎస్ఎఫ్ఐ నాయకులు**



జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు :
బిజెపి సంకీర్ణ ప్రభుత్వం నీట్ మరియు నెట్ ఎగ్జామ్స్ ని నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ నాయకులు విమర్శించారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దకడబురు మండల కేంద్రంలో విద్య సంస్థల బంద్ విజయవంతం జయప్రదం అయింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కే. విల్సన్, మోషే, సతీష్, కళ్యాణ్, బాలు, రాజు, యువరాజ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటుందని విమర్శించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్లో నీట్ లీకేజీ పై ఎందుకు చర్చించలేదన్నారు. ఎగ్జామ్ పేపర్ లీకేజీలు అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎగ్జామ్స్ మాఫియా ను పెంచి పోషించే పద్ధతులను మానుకోవాలన్నారు. తక్షణమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. నీట్ లీకేజీ పై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకుల పై అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికై చేపట్టిన బంద్ కు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా వంగవీటి రంగ జయంతి వేడుకలు...
## పేదల హృదయాల్లో చిరస్థాయిగా వంగవీటి.





ఏలూరు జిల్లా, పోలవరం మండలం,
జనసముద్రం న్యూస్, (ప్రతినిధి) జులై 4
పేదల హృదయాల్లో వంగవీటి చిరస్థాయిగా నిలిచిపోయారని. నూతన గూడెం మిత్రమండలి కమిటీ వారుఅన్నారు. రంగా 77వ జయంతి సందర్భంగా గురువారం పోలవరం మండలంలోని నూతన గూడెంలో వంగవీటి మోహన్ రంగ జయంతి వేడుకలు మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మనిషి భౌతికంగా దూరమైనా కొన్ని తరాలకు స్ఫూర్తి ఇచ్చారు.నేటికీ రంగాను దేవుడిగా ఆదరించడం ఆయన చేసిన మంచిని చెబుతుందని.భవిష్యత్తు లో రంగాఅభిమానులుఅందరూఐకమత్యంచూపాలన్నారు. అనంతరం గవర్నమెంట్ హాస్పటల్లో పండ్లు, రొట్టెలు పంపిణీ,మహాత్మా గాంధీ వృద్ధాశ్రమంలో భోజనాలు కార్యక్రమాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుంకర వెంకటరెడ్డి, కొణతాల ప్రసాదు, మొగళ్ళహరిబాబు, ఆటపాకలో Av, బుగ్గ మురళి, కరిమిండి నాగరాజు, కొణతాల సురేష్, జల్లేపల్లి రాజా, మిర్యాల ఆంజనేయులు, ఆకుల రాజా, చిన్ని, సిద్ధ నాగేశ్వరరావు, సిద్ధన రాంబాబు, జల్లేపల్లి పండు, కూర రమేష్, దేవి శెట్టి అశోక్, కలపల్లినాగు,అనిశెట్టితేజ. తదితరులు పాల్గొన్నారు.

# గంకల ఆకస్మిక పర్యటనపై స్పందించిన ఎలక్ట్రికల్ ఏ ఈ సాయినాధ్

**- కొండవాలు ప్రాంతంలో చీకటి ప్రాంతం లేకుండా పనులు నిర్వహిస్తున్న గంకల కవిత అప్పారావు**
**- నూతన వీధి దీపాలతో మహిళలకు,వృదులకు ఉపశమనం కల్పించిన గంకల**
**- గుడ్ మార్నింగ్ గంకలలో నమోదు అయినా ప్రతి పిర్యాదుకు పరిష్కారం చూపిస్తున్న గంకల**



జనసముద్రం న్యూస్,
కప్పరాడ,విశాఖపట్నం,జూలై4
గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 48వ వార్డులో పలు చోట్ల వీధి దీపాలు సరిగా వెలగడం లేదని గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన పిర్యాదు మేరకు జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ
భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు వీధి దీపాలు సరిగ్గా వెలగడం లేదని వాటిని మరమ్మతులు చేపట్టాలని,కొన్ని చోట్ల కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ వచ్చిన పిర్యాదు మేరకు తక్షణమే గంకల కవిత అప్పారావు నేరుగా పర్యటన చేసి కొన్ని చోట్ల వీధి దీపాలు మరమ్మతులు నిర్వహించి,మరి కొన్ని చోట్ల నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ ఎలక్ట్రికల్ ఏఈ సాయినాధ్ కు,సంబంధిత అధికారులతో సంప్రదించి నేరుగా గురువారం నాడు పలు చోట్ల వీధి దీపాలు మరమ్మతులు చేయించారు.ఇందులో భాగంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు నేరుగా వార్డులో పర్యటన చేసి ఎలక్ట్రికల్ అధికారులతో కలిసి పర్యటన చేసి సమస్య పరిష్కారం చూపించారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వీధి దీపాలు సరిగ్గా వెలగడం లేదని అందిన పిర్యాదు మేరకు వార్డులో పరిశీలన చేసి వీధి దీపాల పనితీరు పై అసహనం వ్యక్తం చేయడం జరిగిందని,ఈ విషయమై ఎలక్ట్రికల్ ఏఈ సాయినాధ్ కు అందించిన పిర్యాదు మేరకు నేరుగా వార్డులో పర్యటన చేయడం జరిగిందని ఏఈ సాయినాధ్ తో కలిసి వార్డులో పలు చోట్ల వీధి దీపాలు మరమ్మతులు,పలు చోట్ల నూతన దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.కొండవాలు ప్రాంతం కావడంతో వీధి దీపాలులేనందునమహిళలు,వృద్ధులు,వికలాంగులు, మహిళలు ఎన్నో రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని గమనించడం జరిగిందని,వార్డులో చాలా వరకు రోజు వారి కూలీ చేసుకొని రాత్రి వేళలోఇంటికివెళ్లడంజరుగుతుందని అలాంటప్పుడు వీధి దీపాలు లేనందున ఇబ్బందులు రావడం గమనించడం జరిగిందని తక్షణమే అధికారులతో సంప్రదించి వీధి దీపాలు మరమ్మతులు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వార్డు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఏర్పడిన గుడ్ మార్నింగ్ గంకలకార్యక్రమంలోపిర్యాదుఅందించాలని,
సమస్య పై తక్షణమే పరిష్కారం చూపిన జీవీఎంసీ ఎలక్ట్రికల్ ఏఈ సాయినాధ్ వార్డు ప్రజలు తరుపున గంకల కవిత అప్పారావు అభినందనలు తెలిపారు. వార్డు ప్రజల సమస్యపై నేరుగా పర్యటన చేసి వార్డు సమస్యలపై పోరాటం చేస్తున్న గంకల కవిత అప్పారావుకువార్డు ప్రజలు హర్షధ్వనులు తెలిపారు.

# పోలవరం ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు ని మర్యాదపూర్వకంగా కలిసిన జీలుగుమిల్లి
## మండల సీనియర్ రాజకీయ నేత నేలటూరి మోహన్

**- ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జనసేన అభ్యర్థి జీలుగుమిల్లి మండల స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి ,అయిన చిర్రిబాలరాజుకె.. మద్దతు ప్రకటించి,**
**- నియోజకవర్గ జనసేన సీనియర్ నేత**



జనసముద్రం న్యూస్, జూలై 04,
గడ్డమడుగు రవికుమార్ తో పాటు కలిసి నడిచి ,గెలుపుకు పనిచేసిన శ్రీ మోహన్ నేడు మండలంలోని పలు ప్రజా సమస్యలు ఎమ్మెల్యే చిర్రీబాలరాజు దృష్టికి తీసుకొచ్చారు.
మండలంలోని అసమగ్రంగా నిలిచిపోయిన "చింతలపూడి ఎత్తిపోతల పథకం" వలన అనేక మంది గిరిజనులు..రైతాంగం, ఇబ్బంది పడుతున్నారనిపై దానిపై దృష్టి పెట్టేలా గౌరవ ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి అధిష్టానంతో దృష్టిలో పెట్టి మాట్లాడాలని ఆయన సూచించారు. చింతలపూడిఎత్తిపోతలపథకంపునప్రారంభించాలని ఆయన కోరారు. అలాగే మండలంలో ఐదుసార్లు గెలిచినఅవినీతి :మాజీఎమ్మెల్యేతెల్లం బాలరాజు: వలనజీలుగుమిల్లిమండలఅభివృద్ధికుంటుపడిందని, . మండలంలోని బర్రింకలపాడు నుండి అంకన్న గూడెం బర్రింకలపాడు నుంచి దర్భగూడెం రౌతు గూడెం నుంచి స్వర్ణ వారి గూడెం కామయ్యపాలెం నుంచి జిల్లెల్లగూడెంలి లింక్ రోడ్లను పూర్తిచే చేసేలా కృషి చేయాలని, మండలంలోని ఇంకా పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి శ్రీ మోహన్ తీసుకొచ్చారు.. ఎన్నికల్లో ఓట్ల శాతం తగ్గిన "జీలుగుమిల్లి తాటాకుల గూడెం" పంచాయతీలపై ప్రత్యేక దృష్టితో పనిచేయాలని ఆయన అన్నారు.. నేడు ఎమ్మెల్యే చిర్రీబాలరాజు ని కలిసిన వారిలో.. శ్రీమోహన్ తో పాటు తాటిఆకుల గూడెం ఉపసర్పంచ్జాలసీతారాముడు,జీలుగుమిల్లి, సుందరయ్య కాలనీ పలువురు నాయకులున్నారు.

# ఎంపీడీఓ కార్యాలయం నందు సమీక్షా సమావేశాని
## పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నిర్వహించారు




జనసముద్రం న్యూస్, జూలై 04,
కొయ్యలగూడెం మండల రిపోర్టర్,
పోలవరం నియోజకవర్గం,
ఏలూరు జిల్లా, వేలేరుపాడు మండలం ఎంపీడీఓ కార్యాలయం నందు సమీక్షా సమావేశాని పోలవరంఎమ్మెల్యే చిర్రి బాలరాజు నిర్వహించడం జరిగింది.
ముంపు మండలలైన వేలేరుపాడు – కుక్కునూరు మండలలలో వరద వస్తే మనం ఎలా వారికీ రక్షణ కల్పించాలి, వారిని ఎలా పునరావాసం కల్పించాలి, వారికి ఆరోగ్యపరంగా చర్యలు ఎలా తీసుకోవాలి, అవసరాలకు మెటీరియల్ సమాకూర్పు మొదలగు విషయాలపై సంబంధిత అధికారులతో చర్చ జరిపి, ప్రతీ ఒక్క అధికారి అప్రమత్తం గా ఉండాలని సూచించారు.సమావేశం లో RDO పద్దయ్య , సంబంధిత అధికారులు,జనసేన మండల ప్రెసిడెంట్ ఆదినారాయణ, టీడీపీ మండల ప్రెసిడెంట్ అశోక్ , జనసేన పార్టీ కుక్కునూర్ ప్రెసిడెంట్యుగేందర్,మండలఎంపీపీ, జడ్పీటీసీ , NDA కూటమి నాయకులు,కార్యకర్తలు, ప్రింట్ & ఎలక్ట్రానిక్స్ మీడియా పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది



జనసముద్రం న్యూస్, జూలై 04,
కోయ్యలగూడెం మండల రిపోర్టర్, ,
ఏలూరు జిల్లా, పోలవరం నియోజవర్గం, జనసేన ఎమ్మెల్యే చెర్రీ.బాలరాజు గారి మర్యాదపూర్వకంగా కొయ్యలగూడెం మండల జనసముద్రంన్యూస్ రిపోర్టర్ ఈ.మనోహర్ కలవడం జరిగినది, ఎమ్మెల్యే బాలరాజు గారికి మన ఛానల్ గురించి, మన పేపర్ గురించి తెలియజేయడం జరిగింది ఇంకా కొన్ని ప్రాముఖ్యత విషయాలు మాట్లాడుకోవడం జరిగింది.

# అల్లూరి సీతారామరాజు
## జయంతి సందర్భంగా నివాళులు



రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జులై 04
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం
విప్లవ వీరుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మరియు వారి పెద్ద కుమారుడు ముక్కా సాయి విశాల్ రెడ్డి చిన్న కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి అలాగే రైల్వే కోడూరు జనసేన శాసనసభ్యులు అరవ .శ్రీధర్, తాతంశెట్టి నాగేంద్ర, రాయలసీమ ఏకైక ఎంపీటీసీ అభ్యర్థి రైల్వే కోడూరు మండలం మైసూరు వారి పల్లె నాగరాజా ,జోగినేని మని, పి . సి.ఎన్ బ్రదర్స్, ఓబులవారిపల్లె మాజీ మండల అధ్యక్షులు తమ్మిద. తిరుపాల్ ఓబులవారిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్



ఎల్కతుర్తి జూలై 4 జనసముద్రం న్యూస్: ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో మరణించిన కుటుంబాలను మరియు గాయపడిన కుటుంబాలను పరామర్శించి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన . మంత్రి పొన్నం ప్రభాకర్ జిలుగుల గ్రామంలో ప్రమాదవశాత్తు మరణించినటువంటి కక్కెర్ల శ్రీనివాస్ వారి కుమారుడు అఖిల్ అలాగే రావుల బుచ్చయ్య వారి కుమారుడు రావుల రాజయ్య గాయ పడి దీనస్థితిలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి తన వ్యక్తిగత ప్రగడా సంతాపం తెలియజేశార ప్రభుత్వంతరపునఆదుకుంటామని ఈ సందర్భంగా అన్నారు వారితోపాటు . సారపు సంపత్ వారి కుమారుడినిపరామర్శించిఅన్నివేళలాఆదుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఏఐసీసీ మెంబర్ అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ మాజీ సర్పంచ్ రావుల రమేష్ గౌడ సంఘం అధ్యక్షులు రావుల లక్ష్మణ్ మాజీ గౌడ సంఘం అధ్యక్షులు కక్కర్ల రాజు మాజీ పార్టీ సభ్యులు బండి సుధాకర్‌గౌడ్ మాజీవాది సభ్యులు రావులగుండయ్య పల్లె రాజయ్య ఎల్ఐసి కత్తి రవి, రావుల సంపత్ పల్లె శ్రీనివాస్ ఆరెపల్లి ప్రభాకర్ రావుల వీరయ్య దుబాయ్ సామిరెడ్డి కోడూరు రమేష్ ఆవుల యాదగిరి పైడిపల్లి కృష్ణంరాజు పప్పు సరోజన పెద్ది పుల్లారెడ్డి రావుల రాములు రావుల రాజు రావుల కుమార్ స్వామి డబ్బా యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు బంధు పథకం పై రైతుల అభిప్రాయ సేకరణ






జనసముద్రం ప్రతినిధి దేవరకొండ జులై :4

దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి రైతు సేవా సహకార సంఘం లి,. కొండమల్లెపల్లి లో రైతు బందు పథకంపై రైతుల అభిప్రాయాలు సలహాలు సూచనలు కొరకు జిల్లా సహకార ఆడిట్ అధికారి గొలి శ్రీనివాస్ ,జూనియర్ అసిస్టెంట్ నరసింహ సంఘమునకు వచ్చి సంఘ పరిధిలోని గ్రామాల రైతుల సలహాలు సూచనలు తీసుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన లిసంఘ చైర్మన్ దుదిపాల వేణుధర్ రెడ్డి , వైస్ చైర్మన్ బొల్లంపల్లి విష్ణుమూర్తి .మండల వ్యవసాయ అధికారి వెంకన్న , ఏ ఈ ఓ లు సంఘ డైరెక్టర్లు, నాయిని ప్రభాకర్ రెడ్డి , మారం అశోక్ రెడ్డి ,తెలుకుంట్ల యాదగిరి రెడ్డి , మూడవత్ శంకర్ , గ్యారా శ్రీను, బాణవత్ రాజు,నేనవత్ అమర్సింగ్ , ఎదూళ్ళ నరసమ్మ,బైరెడ్డి పద్మ, రామవత్ మంగ్య,గుండెబోయిన శ్రీనివాస్

లిసంఘ కార్యదర్శి పల్లా తిరుపతి రెడ్డి మరియు సంఘ సిబ్బంది మరియు వివిధ పార్టీల నాయకులు, గ్రామ రైతులు ప్రజలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని రైతు బందు పై వారి వారి సూచనలను తెలియజేశారు. రైతులు పది ఏకరములు లోపు రైతులకు రైతు బంధు ఇవ్వాలని కోరినారుఅభిప్రాయాలను అధికారులకు తెలియజేయడం జరిగింది.

# కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలుపరచండి

**- కాంగ్రెస్ సర్కార్ మహిళలకు ఇచ్చిన హామీలను అమలుపరచండి.**

**- రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి**





మల్కాజ్గిరి,జనసముద్రం న్యూస్ 04

మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బండి పద్మ మల్కాజ్గిరి తాసిల్దార్ కి వినతి పత్రం ఇస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలు పూర్తయినప్పటికీ ఇచ్చిన హామీలు అమలు పరచకుండా పూటకు ఒక మాటలు మాట్లాడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎన్నో హామీలు ఇచ్చి గద్దెనెక్కి వాటిని గాలికి వదిలేసింది కాంగ్రెస్ సర్కార్..

మహిళలకు ఇచ్చిన హామీలలో మహాలక్ష్మి పథకం కింద ఇస్తా అన్న 2500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు నవవదుకు ఇస్తానన్న తులం బంగారం సంగతి ఏడ పోయింది అంటూ విమర్శలు చేసిన బిజెపి మహిళా మోర్చా పెళ్లి చేసుకున్న ప్రతి యువతికి తులం బంగారం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని.. 18 సంవత్సరాలు నిండిన కాలేజీకి వెళ్లే ప్రతి ఆడపిల్లకి ఇస్తానన్న స్కూటీలు వెంటనే ఇవ్వాలని... వారికి ఇస్తానన్న ఐదు లక్షల విద్యార్థి హామీ కార్డు వెంటనే అమలు చేయాలని.. మహిళలకు పెన్షన్ నాలుగు వేల రూపాయలు బకాయితో సహా చెల్లించాలని.. వృద్ధులకు పింఛన్లు ఇంతవరకు రాలేదని బకాయి తో సహా చెల్లించాలని.. మాట ఇచ్చి వాటిని అమలు చేయాలని లేకుంటే మహిళల శక్తికి కాంగ్రెస్ ప్రభుత్వం కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుధర్షిణి దొరై , ప్రధాన కార్యదర్శి తోట అలివేలు మరియు పంకజ్ , కన్వీనర్ వెంకటేశ్ ,సీనియర్ నాయకుడు ఉదయ్ , వినాయక నగర్ డివిజన్ కర్పొరేటర్ రాజ్యలక్ష్మి ,ప్రసన్న,దుర్గ,ఉమమహేశ్వరి,తిరుమల,సుశీల, పద్మజ, దనలక్ష్మి,అంజలి, వరలక్ష్మి,నిర్మల మరియు స్థానిక మహిళా మోర్చా నాయకురాల్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

## డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు తుమ్మ సతీష్




జనసముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి జులై 4:

తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు అయిన దొడ్డి కొమరయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు తుమ్మ సతీష్,బట్టేపు చిన్న సైదులు అన్నారు. మునగాల మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిజాం నవాబుల ఆగడాలకు విరుద్ధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని తొలి అమరుడు అయ్యాడని గుర్తు చేశారు. నవాబుల కాలంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యం లేదని రైతులు, మహిళలపై నవాబు కాలంలో జరిగిన అన్యాయాలను అడ్డుకొని తన ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.

# దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు

**- వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం వెంకటేశ్వరరావు**



జనసముద్రం //ప్రతినిధి// మునగాల//జూలై 4

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ని అమరవీరుల స్మారక భవనం నందు అమరజీవి కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిజం రాజ్ అండగావున్న దేశ్ ముఖ్ విసునూరు రామచంద్రారెడ్డి. విసునూరు దేశ్ ముఖ్ ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలు సంఘం అండతో తిరగబడ్డారు తెలంగాణ పోరాటం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కొనసాగింది భువనగిరిలో జరిగిన 11వ ఆంధ్ర మహాసభ అండతోటి దొరల దౌర్జన్యాలు జులు%శీ% వెట్టిచాకిరికి వ్యతిరేకంగా 1946 జూలై 4న కడవెండి గ్రామ వీధుల్లో ప్రజలు ఊరేగింపు సాగిందని.దొరల గుండాలు ఊరేగింపు పై తుపాకులతో కాల్పులు జరిపారు ఆ కాల్పుల్లో దొడ్డి కొమరయ్య తూటాలకు నేలకొరిగి ప్రాణాలు వదిలాడు కొమరయ్య బలిదానం తెలంగాణ పోరాటాన్ని రగిలించింది. భా%శీ%ఛన్ దొర కాల్ ముక్త అంటూ బతికిన తెలంగాణ బిడ్డలు బరిశలు బంధుకులు చేతబట్టి దొరల రాజ్యాన్ని కూల్చడానికి ఉద్యమించారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి జెడ్పిటిసి సభ్యులు దేశి రెడ్డి జ్యోతి స్టాలిన్, రెడ్డి,మండల కమిటీ సభ్యులు షేక్ సైదా, బోళ్ల కృష్ణారెడ్డి, తుమ్మ సతీష్, కిన్నెర వెంకన్న, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన గునుకులపల్లి గ్రామవాసి కొమ్మెర రిషిత



చిగురుమామిడి(జనసముద్రం):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లి గ్రామ వాసి బాసర ట్రిపుల్ ఐటీకి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి కూతురు రిషిత రెడ్డి ఎంపికయ్యారు ఎస్సెస్సీ ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో చదివి 10జీపిఏ సాధించిన విద్యార్థిని రిషిత రెడ్డి ని లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ & రెడ్డి సంక్షేమ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. నేడు బాసర బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన కొమ్మెర రిషిత రెడ్డి విద్యార్థిని సీటు సాధించడం పట్ల లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘు నాథ్ రెడ్డి,రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంది రాజశేఖర్ రెడ్డి,రైతు సంగము అధ్యక్షుడు కాంతల శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురుఅభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# జనసముద్రం కథనంపై స్పందించిన పంచాయతీ సెక్రెటరీ అధికారులు



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జూలై 4: కామవరపుకోట మండలం గ్రామం తడికలపూడి పంచాయతీలోఅవినీతి జరుగుతుందని గ్రామస్తులు ప్రశ్నించారు,దీనిపై జనసముద్రంపత్రికలో కథనంరూపం లో వేయడం జరిగింది ,దీనిపై స్పందించిన పంచాయతీ సెక్రెటరీ గత ప్రభుత్వంలో ప్రైవేట్ స్కూల్లో పన్నులపై గురించి ఇక్కడ ఎటువంటి అక్రమాలు అయితే జరగలేదని కట్టిన చలానాలు చూపించారు పంచాయతీ సెక్రెటరీ జనసముద్రం ప్రతినిధికి వివరణ ఇచ్చారు, ఏదైనా చిన్న అక్రమాలు జరిగిన ప్రతిదీ కూడా క్షుప్తంగా పరిశీలిస్తామని మా పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేస్తాము అని అన్నారు దీనిపై గ్రామంలో కొంతమంది యువకులుబురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారు అని తెలియపరిచారు,

# టీడీపీ కార్యకర్త దారుణం హత్య





జనసముద్రంన్యూస్, జూలై 4, పల్నాడు జిల్లా, వెల్దుర్తి. వెల్దుర్తి మండలంలోని మిట్టమీదపల్లె గ్రామంలో టీడీపీ కార్యకర్త హనిమిరెడ్డి దారుణ హత్య కు గురయ్యాడు. గ్రామ శివారులో గురువారం చనిపోయి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు హత్య జరిగిన ప్రాంతానికి చేరుకొని ఇది రాజకీయ హత్యా లేక మరేదైనా కారణమా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. అతన్ని మెడ పై కొట్టి చంపినట్టు పోలీసులు గుర్తించారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్

జనసముద్రం న్యూస్ జులై4

చిన్న శంకరంపేట మండలం లోని దరిపల్లి గ్రామానికి చెందిన నర్సింలు(41) ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులను ఎలా తీర్చాలో తెలియక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంతకాలంగా నర్సింలు అతని భార్య నాగమణిహైదరాబాదులోకూలిపనులు చేసుకుంటున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం సొంత గ్రామం దరిపల్లిలో అప్పులు చేసి ఇల్లు నిర్మించాడు నర్సింలు. ఇంటీ కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలో మనోవేదనకు లోనే గత సోమవారం గ్రామ శివారులోని చెట్టుకు ఉరివేసుకుంటున్నానని తన బామ్మర్ది శ్రీనుకు ఫోన్ చేసి చెప్పాడు నర్సింలు. శ్రీను వెళ్లి చూడగా కొన ఊపిరితో ఉన్న నర్సింలు ను మెద క్ రష్ ఆసుపత్రికి తరలించారు. గురువారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నర్సింలు మృతి చెందా డు. అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ తెలిపారు. మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

# చొప్పదండి కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):జూలై 4, కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో నేడు తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ గారి 78వ వర్ధంతి సందర్భంగా వారికి నివాళి అర్పించడం జరిగింది. కురుమ యువజన సంఘ అధ్యక్షులు జిట్ట కుమార్ మాట్లాడుతూ 'దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర' పాఠ్యపుస్తకాల్లో ప్రచురించి నేటి సమాజానికి తెలియాల్సిన అవసరం ఎంతో ఉంది అని చెప్పారు. అలాగే దొడ్డి కొమురయ్య గారి విగ్రహాలను ప్రతి గ్రామం, మండలం, జిల్లా హెడ్ క్వార్టర్ లో ఆవిష్కరించి వారి చరిత్రను సమజానికి తెలిసేలా చెప్పాలని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నెట్టు మునేష్, పెద్ది సంపత్, రాజన్నల రాజు, గుంటి రాజశేఖర్ గుంటి మల్లయ్య, వెంకటి, రాజన్నల తిరుపతి, నిట్టు శ్రీనివాస్, జాతరగొండ శ్రీనివాస్, బండారి అనిల్,జిట్ట నాగార్జున, రాజేశం, సతీష్, బీరయ్య,కచ్చు నరేష్, శేఖర్ కురుమ సంఘం పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యి ఘన నివాళి అర్పించారు

# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానందుడు: వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 04

మందలో ఒకరిగా ఉండకు,వందలో ఒకరిగా ఉండడానికి ప్రయత్నించు, బద్ధకమే అసలు పాపం:అదే పేదరికానికి కారణం.. అనే ఇలాంటి వందల సూక్తులతో ఎంతో మంది యువతను పేరేపరించి,యువతకు రోల్ మోడల్ గా నిలిచిన స్వామి వివేకానంద 122 వ వర్ధంతి సందర్భంగా,వివేకానంద రైసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ 141 డివిజన్ పరిధిలోని వీధి నెంబర్ 28 లో గల స్వామి వివేకానంద విగ్రహానికి వివేకానంద రైసింగ్ సొసైటీ సభ్యులు పూలమాలలువేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేసిన మహాపురుషుడు స్వామి వివేకానందుడు అని అన్నారు. ఈ తరం యువకులు అంతా స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకొని దేశ ప్రజా సేవకు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి రాజు, నితిన్ కుమార్, అఖిల్, వినయ్, ప్రశాంత్, లలిత, లచ్చయ్య , తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram